జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*




సంపుటి 12 సంచిక 107 విశాఖపట్నం శుక్రవారం 1 జనవరి 2021 8 పేజీలు వెల : 5.00

## రూ. 10,235 కోట్లతో మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లు

### 2021 మార్చిలో ప్రారంభించేలా ప్రణాళిక సిద్ధం చేయాలి

### ఆర్‌బీకేలు, ఫుడ్ ప్రాసెసింగ్‌పై సీఎం జగన్ సమీక్ష



**తాడేపల్లి, డిసెంబర్ 31 (ప్రజా పాలన) :** రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌బీకేల పరిధిలో వ్యవసాయ మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ సహా మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారు. 2021 మార్చిలో ప్రారంభించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. గురువారం ఆయన తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆర్‌బీకేలు, ఫుడ్ ప్రాసెసింగ్, అమూల్ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, వ్యవసాయశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్య, జెడ్‌బిఎన్‌ఎఫ్ అడ్వైజర్ అండ్ వైస్ ఛైర్మన్ టి విజయకుమార్, వ్యవసాయశాఖ కమిషనర్ అరుణ్ కుమార్, మార్కెటింగ్ శాఖ స్పెషల్ కమిషనర్ పీఎస్ ప్రద్యుమ్న, ఉద్యానవనశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి, ఏపీ డెయిరీ డవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండీ బాబు.ఏ, ఏపీ ఆగ్రోస్ ఎండీ ఎల్ శ్రీకేష్ బాలాజీరావు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీ ఏ.సూర్యకుమారి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. "ఫుడ్ ప్రాసెసింగ్ సహా మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లకోసం మొత్తంగా రూ. 10,235 కోట్లు అవుతుందని అంచనా. మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లలో గొడౌన్లు, డ్రైయింగ్ ఫ్లాట్ ఫాం, కలెక్షన్ సెంటర్లు, కోల్డు రూంలు, కోల్డ్ స్టోరేజీలు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, అసైయింగ్ ఎక్విప్‌మెంట్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్‌ఫ్రా, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్లు, ఆక్వా ఇన్‌ఫ్రా, పశుసంవర్ధక ఇన్‌ఫ్రా, ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లు, జనతాబజార్లు, ఇ – మార్కెటింగ్ తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలని" సీఎం ఆదేశించారు..

**సమీక్షలో సీఎం వైఎస్ జగన్ ఏమన్నారంటే...:**

నాణ్యమైన ఇన్‌పుట్స్‌ను ఇవ్వడమే కాదు, సకాలానికే వాటిని రైతులకు అందుబాటులోకి తీసుకురావడమన్నది చాలా ముఖ్యం. రైతు ఆర్డర్ చేయగానే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తదితర వాటిని ఎప్పటిలోగా అందిస్తామనే విషయాలను చెప్పాలి. ఎప్పటిలోగా వాటిని ఇస్తామన్న విషయాన్ని చెప్తూ ఆర్‌బీకేలో డిస్‌ప్లే చేయాలి. ఆర్డర్ చేసినా నాకు టైంకు అందలేదనే మాట ఎక్కడా రాకూడదు. ఎప్పటికప్పుడు సమీక్షలు చేసేందుకు అవసరమైన మిగతా 2లో..

## ప్రతీ ఇంటికి 15 లక్షల ఆస్తి సొంతం

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి



**అమరావతి, డిసెంబర్ 31 (ప్రజా పాలన) :** ఆంధ్రప్రదేశ్‌లో పక్కా గృహాల నిర్మాణం పూర్తయితే ప్రతి కుటుంబానికి 15 లక్షల ఆస్తి సొంతమవుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి అన్నారు. గురువారం ట్విటర్ వేదికగా ఆయన స్పందిస్తూ.. " నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దార్శనికతను దేశమంతా మిగతా 2లో..

## జనవరి 9న రెండో విడత అమ్మఒడి

### 6న అమ్మఒడి అర్హుల జాబితా

### విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్



**అమరావతి, డిసెంబర్ 31 (ప్రజా పాలన) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత అమ్మఒడి కార్యక్రమం జనవరి 9న ప్రారంభమవుతుందని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ, సీఎం సూచనల మేరకు జనవరి 5 వరకు అమ్మఒడి మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. జనవరి 6న అమ్మఒడి అర్హుల జాబితా ప్రకటిస్తామని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అమ్మఒడి ఇవ్వడం లేదనేది తప్పుడు ప్రచారమన్నారు. పారిశుద్ధ్య కార్మికులందరికీ అమ్మఒడి ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు. రెండో విడత అమ్మఒడి కోసం రూ.6,450 కోట్లు కేటాయించామన్నారు. గత ఏడాది అమ్మఒడి అందిన అందరూ రెండో విడతకి అర్హులేనని మంత్రి సురేష్ వెల్లడించారు.

## విద్య, వైద్యరంగాలపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి

### మంత్రి బొత్స సత్యనారాయణ



**తాడేపల్లి, డిసెంబర్ 31 (ప్రజా పాలన) :** గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నెరవేర్చామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మిగతా 2లో..

## ఆరోగ్య కార్యకర్తలందరికీ 2020 సంవత్సరం అంకితం

### ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 31 (ప్రజాపాలన) :** కరోనా మహమ్మారి దేశంలో విజృంభిస్తూనే ఉంది. కరోనా తో పాటుగా కొత్తగా వెలుగులోకి వచ్చిన కొత్త కొరోనా స్ట్రెయిన్ వైరస్ తో ఆందోళన మరింత పెరిగింది. ఇక కరోనా ను అంతం చేసే వ్యాక్సిన్ కోసం అందరూ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అతి త్వరలోనే మనదేశంలో కూడా వ్యాక్సినేషన్ ప్రారంభం కాబోతుంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ మరో పిలుపునిచ్చారు. కరోనాపై సమిష్టిగా ఎలాగైతే పోరాడామో అదే ఐకమత్యాన్ని వ్యాక్సినేషన్ విషయంలో కూడా చూపాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఈ రోజు గుజరాత్ లోని రాజ్ కోట్ లో ఏయిమ్స్ కి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. దేశంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి మరో అడుగు పడిందని ఆనందం వ్యక్తం చేశారు. 2020 సంవత్సరానికి నూతన ఆరోగ్య మౌలిక సదుపాయాలతో వీడ్కోలు పలకాలని ఈ సంవత్సరం మనం ఎంత ఇబ్బందిపడ్డామన్నది ఈ మౌలిక సదుపాయాలే చూపిస్తున్నాయని అన్నారు. ప్రజల సంరక్షణార్థమై ఈమధ్య కాలంలో ఆరోగ్యపరంగా చాలా రకాలైన సౌకర్యాలు వచ్చాయని ఆరోగ్యపరమైన ప్రభుత్వ పథకాల విషయంలోనూ చాలా చైతన్యవంతులయ్యారని ప్రధాని మోదీ తెలిపారు. భవిష్యత్తులో ఆరోగ్యం విషయంలో భారత్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని వెల్లడించారు. ఈ మేరకు అవసరమైన ఆలోచనలను స్వీకరించడానికి కానీ ఇవ్వడానికి కానీ సిద్ధంగా ఉన్నామని అన్నారు. దేశం మొత్తాన్ని సురక్షితంగా ఉంచడానికి కష్టపడ్డ ఆరోగ్య కార్యకర్తలందరికీ 2020 సంవత్సరం అంకితం చేస్తున్నట్లుగా ప్రధాని మోదీ ప్రకటించారు.

## సమన్వయంతో పనిచేస్తా : సీఎస్




**అమరావతి, డిసెంబర్ 31 (ప్రజా పాలన) :** ఆంధ్రప్రదేశ్ నూతన సీఎస్‌గా ఆదిత్యనాథ్ దాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఛీఫ్ సెక్రటరీగా అవకాశం కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆదిత్యనాథ్ దాస్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని పనిచేస్తానని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని, ఆయన లక్ష్యం మేరకు పోలవరం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని ఇబ్బందులను అధిగమించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని, ప్రతి సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు అధికారులంతా పనిచేస్తామని సీఎస్ ఆదిత్యనాథ? దాస్ తెలిపారు.

**సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన ఆదిత్యానాథ్ దాస్**


నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపీ చీఫ్ సెక్రటరీ అదిత్యానాథ్ దాస్, పదవీ విరమణ చేసిన మాజీ సీఎస్ నీలం సాహ్ని.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నీలం సాహ్ని ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా నియమితులయిన సంగతి తెలిసిందే.

## ఇండియాను టెన్షన్ పెడుతోన్న కరోనా కొత్త స్ట్రెయిన్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 31 (ప్రజాపాలన) :** ఇండియాలో కొత్త స్ట్రెయిన్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయ్. 25కు చేరింది ఆ నంబర్ ఇప్పుడు ! దీంతో ఏం జరగబోతుందన్న టెన్షన్ మరింతగా కనిపిస్తోంది జనాల్లో ! అసలే న్యూ ఇయర్ వేడుకలు.. ఆ తర్వాత సంక్రాంతి.. ఇలాంటి లెక్కలేసుకొని ఆందోళన చెందుతున్నారు. ఒకటి అయిందనుకునేలోపు ఇంకొకటి.. కరోనా వెయ్యి తలలతో రెచ్చిపోతుందనిపిస్తోంది సీన్ చూస్తుంటే ! గతేడాది నవంబర్‌లో పుట్టుకొచ్చిన కరోనాతో పోలిస్తే 70శాతం వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్న కొత్త స్ట్రెయిన్ ప్రపంచ దేశాల గుండెల్లో గుబులు పుట్టిస్తోందిప్పుడు! యూకేలో ఈ మహమ్మారి మొదటగా కనిపించగా...భారత్ సహా అనేక దేశాలు ఇప్పటికే అప్రమత్తమై బ్రిటన్‌కు రాకపోకలను నిలిపివేశాయి. ఐతే ఈ నిర్ణయం తీసుకోవడానికి ముందుగానే.. యూకే నుంచి మిగతా 2లో..

## ప్రముఖ నటుడు నర్సింగ్ యాదవ్ హఠాన్మరణం



**హైదరాబాద్, డిసెంబర్ 31 (ప్రజా పాలన) :** ప్రముఖ నటుడు నర్సింగ్ యాదవ్ కన్నుమూశాడు. ఆయన వయసు 52 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నర్సింగ్ యాదవ్ ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో కిడ్నీ సమస్యకు చికిత్స పొందుతూ ఆయన చనిపోయాడు. నర్సింగ్ యాదవ్ తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో కూడా నటించాడు. సుమారు 300కు పైగా సినిమాల్లోయాక్ట్ చేశాడు.



## ప్రతీ ఇంటికి 15 లక్షల ఆస్తి సొంతం

(మొదటిపేజీ తరువాయి)

కొనియాడుతోంది. శాశ్వత చిరునామా అంటూ లేని 30 లక్షల కుటుంబాలకు ఇంత భారీ స్థాయిలో ఉచితంగా స్థలాలు అందజేయడం చరిత్రలో నిలిచిపోతుంది. పక్కా గృహాల నిర్మాణం పూర్తయితే ప్రతి కుటుంబానికి 15 లక్షల ఆస్తి సొంతమవుతుంది" అని పేర్కొన్నారు. అంతకు క్రితం మరో ట్వీట్‌లో కేంద్ర ప్రభుత్వం కృష్ణపట్నం పారిశ్రామిక కారిడార్‌కు ఆమోదం తెలపడంపై సంతోషం వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్య, వైద్యరంగాలపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

మీడియా సమావే శంలో మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతు న్నాయన్నారు. కరోనా విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, కోటి మందికిపైగా కరోనా పరీక్షలు చేసి భయాందో ళనలు తొలగించామని పేర్కొన్నారు. అవసరమైన అన్ని చర్యలు తీసుకుని కరోనా కట్టడి చేశామన్నారు. "సీఎం జగన్ పేదల సొంతింటి కలను నెరవేర్చారు. 30.75 లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నాం. విద్య, వైద్యరంగాలపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారు. నాడు-నేడు ద్వారా మార్పులు తీసుకొచ్చే కార్యక్రమాలు చేపట్టాం. అమ్మఒడి ద్వారా తల్లుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తున్నాం. మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం ఉండేలా చర్యలు తీసుకున్నాం. వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చామని" మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు

## ఇండియాను టెన్షన్ పెడుతోన్న కరోనా కొత్త స్ట్రెయిన్

(మొదటిపేజీ తరువాయి)

దాదాపు 33వేల మంది ప్రయాణికులు ఇండియాకు వచ్చారు. అందులో 120మందికి పైగా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. 25మందిలో కొత్తరకం స్ట్రెయిన్ జాడలు ఉన్నట్లు గుర్తించారు. మరోవైపు కొత్తరకం కరోనా వైరస్... బ్రిటన్, దక్షిణాఫ్రికాల్లో విజృంభిస్తోంది. అక్కడ ఆసుపత్రుల్లో చేరే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. కొత్త స్ట్రెయిన్‌కు వేగంగా వ్యాప్తి చెందే లక్షణం ఉండటంతో భారత్ మరింతగా అప్రమత్తమైంది. యూకే నుంచి వచ్చిన ప్రయాణికుల్ని గుర్తించేందుకు రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేసింది. యూకే నుంచి వచ్చిన వారెవరు? ఎవరెవరితో కాంటాక్ట్ అయ్యారో తెలుసుకొని గుర్తించేందుకు రాష్ట్రాలు ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయ్. కర్నాటక, తమిళనాడు, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో యూకే నుంచి వచ్చిన ప్రయాణికుల ఆచూకీ తెలియకపోవడం ఆందోళన కలిగిస్తోంది. తెలంగాణకు 11వందల మందికి పైగా యూకే నుంచి రాగా.. వారిలో దాదాపు 275మంది ఎక్కడున్నారో గుర్తించాల్సి ఉంది. పంజాబ్, ఒడిశా, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ అధికారులు కూడా యూకే నుంచి వచ్చినవారిని గుర్తించడం కష్టమంటున్నారు. ఏపీకి 14వందల 23మంది రాగా.. వారిలో 14వందల 6మందిని గుర్తించారు. మిగతా వారిని ఇంకా ఐడెంటిఫై చేయాలి. ఐతే కొత్త స్ట్రెయిన్‌కు వ్యాప్తి ఎక్కువగా ఉన్నా భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు సూచిస్తున్నారు. ఇక అటు ఇలాంటి వేరియంట్‌పై వ్యాక్సిన్లు పనిచేయవు అనడానికి ఆధారాలు లేవని సైంటిస్టులు చెప్తున్నారు.

## ఇప్పటికే 95 శాతం హామీలు అమలు



**పశ్చిమగోదావరి, డిసెంబర్ 31 (ప్రజాపాలన) :** ప్రజల సమస్యలు తీర్చడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలను ప్రవేశపెట్టారని రాష్ట్ర రవాణా, సమాచార శాఖ మంత్రి పేర్ని నాని తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్.. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారన్నారు. "ఇప్పటికే దశలు వారీగా బ్రాందీ షాపులను తగ్గిస్తున్నారు. రాబోయే కాలంలో పూర్తిగా బ్రాందీ షాపులను నిర్మూలన చేస్తారు. మద్యానికి బానిసలయినా కుటుంబంలో పిల్లలు కార్మికులుగా చేస్తున్నారు. దాన్ని అధిగమించడానికి 'అమ్మ ఒడి' పథకం రూపుదిద్దుకుంది. సీఎం జగన్ చెప్పారంటే.. చేస్తారంతే. పేదవారి సొంతింటి కలను నెరవేర్చారు. సుమారు 10 కోట్ల రూపాయలతో 30 లక్షల 54 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇల్లు లేని వారు దరఖాస్తు చేసుకుంటే.. 90 రోజుల్లో ఇల్లు కట్టించి ఇస్తాం. ఇప్పటికే సీఎం జగన్ 95 శాతం హామీలను అమలు చేశారని" మంత్రి పేర్ని నాని పేర్కొన్నారు.

## టీవీ, సినిమా షూటింగులకు ఇక ఆన్ లైన్ లో అనుమతులు

**అమరావతి, డిసెంబర్ 31 (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీవీ, సినిమా షూటింగ్ ల అనుమతిని మరింత సులభతరం చేస్తూ ప్రభుత్వం ఈ రోజు ఒక కీలక చొరవ తీసుకుంది. అనుమతుల కోసం ఇక కార్యాలయాలకు రాకుండానే ఆన్ లైన్ లోనే ఉచితంగా అనుమతులు ఇచ్చే విధానానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాంగణాలు, ప్రదేశాల్లో ఇక షూటింగ్ జరుపుకోవాలి అనుకునే వారు www.apsftvtdc.in వెబ్ సైట్ లో అనుమతికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఆలా చేసుకున్న దరఖాస్తులను నిర్దిష్ట కాలపరిమితిలో అనుమతి ఇచ్చి, ఆ దరఖాస్తుదారునికి ఆన్ లైన్ లోనే తెలియజేస్తారు. ఈ అనుమతి కాపీని సంబంధిత శాఖ ఇంచార్జి కి కూడా ఒక కాపీని పంపిస్తారు. షూటింగ్ కి ఆన్ లైన్ లో అనుమతి ఇవ్వడం ఒక శుభ పరిణామమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ టి.విజయకుమార్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విధానాలు సులభతరంగాను, అందరికి అందుబాటులో ఉండాలని ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన ఒక ప్రకటనలో చెప్పారు.

# రూ.10,235 కోట్లతో మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లు

(మొదటిపేజీ తరువాయి)

యంత్రాంగాన్ని ఏర్పాటుచేసుకుని, అధికారులను నియమించుకోవాలి నాణ్యమైన ఆక్వాఫీడ్, ఆక్వా సీడ్ ఆర్బీకేల ద్వారా అందించాలి. వీటి నాణ్యతను నిర్ధారించేందుకు నియోజకవర్గాల స్థాయిలో ఏర్పాటు చేసే ల్యాబులను ఆర్‌బీకేలతో అను సంధానం చేయాలి. సేంద్రియ, సహజ పద్ధతులకు పెద్దపీట వేసేలా సంబంధిత ఉత్పత్తులను ఆర్‌బీకేల పరిధిలోకి తీసుకురావాలి. వీటికి పూర్తిస్థాయిలో ప్రచారం కల్పించాలి. ఏలూరు ఘటనలను దృష్టిలో ఉంచుకుని సేంద్రీయ, సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలి. ఆర్గానిక్ వ్యవసాయానికి పెద్ద ఎత్తున ప్రచారం, ప్రోత్సాహం ఇవ్వాలి. బయోపెస్టిసైడ్స్, బయో ఫెర్టిలైజర్స్ తయారు చేసే యూని ట్లను గ్రామాల స్థాయిలో ప్రోత్స హించాలి. ఆర్బీకేల భాగస్వామ్యం తో కనీసం ప్రతి గ్రామానికీ 3 యూనిట్లు ఉండేలా చూడాలి. దీనివల్ల కల్తీ లేకుండా, నాణ్యమైన సేంద్రీయ ఎరువులు అందుబా టులోకి వస్తాయి.

**విత్తనం నుంచి విక్రయం వరకూ.. అనే నినాదం ఆర్‌బీకేల విధులు కావాలి:**

విత్తనం నుంచి విక్రయం వరకూ మధ్యనున్న కార్యకలాపాల్లో రైతులకు చేదోడు, వాదోడుగా ఆర్బీకేలు నిలబడతాయి:

ఆర్‌బీకేల కార్యకలాపాలు, వాటిని మరింత సమర్థవంతంగా నడిచేలా వ్యవసాయ వర్శిటీ తన కార్యాచరణ రూపొందించుకోవాలి:

ఆర్‌బీకే కార్యకలాపాలను కేటగిరీలుగా విభజించాలి:

మార్కెటింగ్, పంటలకు ముందు, పంటల తర్వాత తదితర అంశాలపైన అగ్రి వర్శిటీ పాఠ్యప్రణాళిక రూపొందించాలి

తర్వాత వారు అప్రెంటిస్‌లో భాగంగా వీటిపై పట్టు సాధించాలి. దీనివల్ల వారికి ఈ అంశాల్లో సమర్థత పెరుగుతుంది:

రైతు బజార్ల నిర్మాణంకూడా నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తిచేసేలా దృష్టిపెట్టాలన్న సీఎం

**మార్కెట్ యార్డుల్లో నాడు -నేడు**

ఇప్పుడున్న మార్కెట్ యార్డుల్లో నాడు -నేడుకు శ్రీకారం చుట్టాలని నిర్ణయం

దాదాపు రూ.212 కోట్లతో నాడు - నేడు కింద పనులు చేపట్టాలని ప్రతిపాదనలు

రాష్ట్రంలోని అన్ని రైతు బజార్ల ఆధునీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రతిపాదనలు తయారుచేయాలని సీఎం ఆదేశం

ఈ సందర్భంగా ఆర్‌బీకేల పై సీఎంకు వివరించిన అధికారులు

రాష్ట్రంలో 10,641 ఆర్‌బీకేలతోపాటు కొత్తగా 125 అదనపు అర్బన్ ఆర్‌బీకేలు ఏర్పాటు

మొత్తంగా రాష్ట్రంలో 10,766 ఆర్బీకేలు

ఆర్‌బీకే హబ్‌లలో వాహనాల సంఖ్య 65 నుంచి 154కు పెంపు

ప్రతి ఆర్‌బీకేల్లోనూ కంప్యూటర్, ప్రింటర్లు, యూపీఎస్, బయోమెట్రిక్ డివైజ్‌లు

మార్చి 31 నుంచి 147 నియోజకవర్గాల స్థాయి ల్యాబులు పని ప్రారంభిస్తాయని వెల్లడించిన అధికారులు

13 జిల్లాస్థాయి ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబులు జూన్ 30 కల్లా ఏర్పాటవుతాయన్న అధికారులు

# ఒకేసారి లక్షల మంది మహిళలను లక్షాధికారులను చేయడం సీఎం ఘనతే



ఇళ్ల పట్టాల పంపిణీ తో రాష్ట్రంలో వరుస పండుగలు

నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో హెూంమంత్రి మేకతోటి సుచరిత

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

శాసనమండలి చీఫ్ విప్, యం.యల్.సి. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

ఒకేసారి 30లక్షలకు పైగా ఇళ్ల పట్టాల పంపిణీ, నిర్మాణం ఒక చరిత్ర

మద్య విమోచన ప్రచార కమిటీ చైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

**గుంటూరు, డిసెంబర్ 31 (ప్రజా పాలన) :** రాష్ట్రంలో క్రిస్టమస్, నూతన సంవత్సరం, సంక్రాంతి వంటి వరుస పండుగలతో పాటు, ఇళ్ళ స్థలాల పంపిణీ పండుగ కూడా జరుగుతుందని, తద్వారా ఒకేసారి 33 లక్షల మంది కి పైగా మహిళలను లక్షాధికారులను చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర హెూం శాఖామాత్యులు శ్రీమతి మేకతోటి సుచరిత అన్నారు. గురువారం బుడంపాడు లేఔట్ లో నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లులో భాగంగా లబ్దిదారులకు ఇంటి నివేశనా స్థలాల పంపిణీ మరియు గృహ నిర్మాణాలకి శంకుస్థాపన గుంటూరు తూర్పు యం.యల్.ఎ. మహ్మద్ ముస్తఫా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెూంశాఖ మాత్యులు మేకతోటి సుచరిత, ప్రభుత్వ విప్ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు, మద్య విమోచన ప్రచార కమిటీ చైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, గుంటూరు నగర పాలక కమీషనర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిదిగా పాల్గొన్న హెూం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 30.75 లక్షల మంది అక్కా చెల్లెల్లకు 74 వేల కోట్ల రూపాయల బడ్జెట్ తో ఇళ్ళ స్థలాల పంపిణీ, ఇళ్ళ నిర్మాణం జరుతుగుతుందన్నారు. లేఅవుట్ల లో త్రాగునీరు, విద్యుత్, కమ్యూనిటీ హాల్స్, వైద్యశాల వంటి మౌలిక వసతుల కల్పన కూడా వేగవంతంగా చేవడతామని తెలిపారు. జిల్లాలో 2 వేల కోట్ల రూపాయలతో భూ సేకరణ చేసి పేదలకు అన్ని వసతులతో కూడిన ఇంటి స్థలాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా తన సుదీర్ఘ పాదయాత్రలో రాష్ట్రంలో ప్రజల అవస్తలు, బాధలు ప్రత్యక్షంగా చూసి అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ప్రజల సమస్యలను పరిష్కరించే అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. రాష్ట్రంలో ఒకేసారి 33 లక్షల మంది మహిళలను ఇళ్ళ స్థలాల పంపిణీ ద్వారా మహిళలను లక్షాధికారులును చేస్తున్న ఘనత బహుశా దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతుందని ఆమె కొనియాడారు.

**రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు...**

శాసనమండలి చీఫ్ విప్, యం.యల్.సి. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాలనలో 2020 సంవత్సరం సంక్షేమ శ్రేయో సంవత్సరంగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పేదరికమే అర్హత తప్ప కుల, మత, రాజకీయాలకు సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందించడం జగన్మోహన రెడ్డి ప్రభుత్వంకే చెల్లిందని అన్నారు. ప్రపంచమంతా కరోనాతో అతలాకుతలం అవుచున్నా, రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు నూతన పథకాలు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సాధ్యమైందన్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన మ్యానిఫెస్ట్ లో 95 శాతం హామీలను కేవలం 18 నెలల్లో అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి అని కొనియాడారు.

ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల...

యం.యల్.ఎ. ముస్తఫా మాట్లాడుతూ, రాజకీయాలు ఎన్నికల సమయంలో తప్ప అర్హులకు సంక్షేమ పథకాలు అందించేప్పుడు కాదని గౌరవ ముఖ్యమంత్రి భావిస్తున్నారు కాబట్టి రాష్ట్రంలో 33 లక్షల కుటుంబాలలో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల అని, ముఖ్యమంత్రివర్యులు ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇళ్లు కూడ నిర్మించి ఇవ్వడం ద్వారా పాదయాత్రలో ప్రజలకి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు.

**సంక్షేమ పథకాలు అమలు సీఎం ఘనతే...**

మద్య విమోచన కమిటీ చైర్మన్ వి.లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ ఒకేసారి 33 లక్షల మందికి పైగా ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేయడమే గాకుండా ఇంటి నిర్మాణం కూడా చేపట్టడం ఒక చరిత్ర అని, 18 నెలల పాలనా కాలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి జన్మదినం రోజున 34 లక్షల మంది రక్తదానం చేసిన రికార్డ్ లు కేవలం ఆంధ్రప్రదేశ్ లోనే సాధ్యమయ్యాయని అన్నారు.

**నచ్చిన విధంగా...**

నగర కమిషనర్ శ్రీమతి చల్లా అనురాధ మాట్లాడుతూ పేదలకు సమగ్రంగా లే అవుట్ లు అభివృద్ధి చేసి పట్టాలు ఇవ్వడంతో వారి కళ్ళల్లో ఆనందం వెల్లివిరిస్తుందన్నారు. ప్రభుత్వం లబ్దిదార్లకు 3 ఆప్షన్స్ ఇచ్చిందని, ఎవరికి నచ్చిన ఆప్షన్ లో వారు ఇళ్లు నిర్మించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో తొలుత ఇళ్ళ నిర్మాణానికి శంకుస్తాపన చేశారు. సభ అనంతరం లబ్దిదారులకు ఇళ్ళ స్థలాల పట్టాలను అందించారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ. భాస్కర్ రెడ్డి, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ పి.నిరంజన్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్లు బి.శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు, గుంటూరు తూర్పు తహసిల్దార్ శ్రీకాంత్, వై.సి.పి. నగర అధ్యక్షులు పాదర్తి రమేష్ గాంధీ, ఈ.ఈ. శాంతిరాజు, డి.ఈ.ఈ ప్రసాద్, ఏ.ఈ రాంబాబు, టి.పి.యస్ స్రవంతి పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు న్యూఇయర్ గిఫ్ట్‌గా కరోనా వ్యాక్సిన్..

**విజయవాడ, డిసెంబర్ 31 (ప్రజాపాలన) :** దేశ ప్రజలకు న్యూ ఇయర్ గిఫ్ట్ కింద వ్యాక్సిన్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది కేంద్రం. జనవరి రెండు నుంచి అన్ని రాష్ట్రాల్లో డ్రైరన్ నిర్వహించనున్నా రు. రేపు నిపుణుల కమిటీ భేటీ అయి అలా గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే.. ఇలా టీకా పంపిణీ స్టార్ట్ చేయను న్నారు. ఇక స్వదేశీ టీకానే అందు బాటులోకి తెస్తామని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. జీవితాలను తలకిందులు చేసింది మాయదారి కరోనా ! వేగంగా పరిగెత్తుతున్న జీవితాలను స్పీడ్ బ్రేకులేసి అడ్డుకున్నట్లైంది ప్రతీ ఒక్కరి పరిస్థితి ! మహమ్మారి కారణంగా చాలా జీవితాలు అలసిపోయాయ్. నిరాశనిస్పృహల్లోకి జారుకున్నాయ్. వ్యాక్సిన్ ఎప్పుడా అని ఆర్తిగా ఎదురుచూస్తున్నాయ్. ఇలాంటి సమయంలో కేంద్రం గుడ్న్యూ స్ చెప్పింది. న్యూ ఇయర్ గిఫ్ట్‌గా టీకా ఇచ్చేందుకు సిద్ధం అవుతుంది. ఇందులో భాగంగా జనవరి 2 నుంచి దేశవ్యాప్తంగా వ్యాక్సిన్ డ్రై రన్ నిర్వహించనుంది. దీనికి సంబంధించి ఏర్పాట్లు



చేసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ఆరోగ్య శాఖ లేఖ రాసింది. వ్యాక్సిన్ పంపిణీలో సమస్యలను గుర్తించడమే లక్ష్యంగా డ్రైరన్ నిర్వహించనున్నారు. టీకా రిహార్సల్ కార్యక్రమంగా తెలిపే ఈ డ్రై రన్‌ను ఇప్పటికే ఏపీతో పాటు పంజాబ్, అసోం, గుజరాత్ రాష్ట్రాల్లో 28, 29 తేదీల్లో నిర్వహించారు. మిగిలిన అన్ని రాష్ట్రాల్లో జనవరి రెండు నుంచి డ్రైరన్ నిర్వహించను న్నారు. ఇక టీకాకు సంబంధించి శుక్రవారం భేటీ కానున్న నిపుణుల కమిటీ.. ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయ్. గ్రీన్‌సిగ్నల్ రాగానే.. పంపిణీ ప్రక్రియ స్టార్ట్ అవుతుంది. వ్యాక్సిన్ పంపిణీ అంశంపై కేంద్ర ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్రాల రాజధానుల్లో కనీసం మూడు ప్రాంతాల్లో ఈ డ్రైన్ని ర్వహించాలని కేంద్రం సూచించింది. కొన్ని జిల్లా కేంద్రాల్లోనూ ట్రయల్స్ జరపాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్ లక్ష్యాలను అందుకునేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు సిద్ధంగా ఉండాలని కేంద్రం ఆదేశాల్లో తెలిపింది. ఇక అటు వ్యాక్సినేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం 83కోట్ల సిరంజీలకు ఆర్డర్ చేసింది. అదనంగా మరో 35కోట్ల సిరంజీల కోసం బిడ్స్ దాఖలు చేసింది. స్వదేశీ టీకాను అందుబాటులోకి తెస్తామని ప్రధాని మోడీ అన్నారు. టీకా తీసుకున్న తర్వాత కూడా ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని... మాస్కులు ధరించడం, భౌతికదూరం వంటి నిబంధనలు తప్పనిసరి అని సూచించారు. గుజరాత్ రాజ్‌కోట్‌లో ఏర్పాటుచేయనున్న ఎయిమ్స్‌కు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేసిన ఆయన... అతిపెద్ద వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం చేపట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎనిమిది వ్యాక్సిన్ వివిధ రకాల దశల్లో ఉన్నాయ్. ఐతే అందులో భారత్ బయోటెక్ సంస్థ టీకా మీదే అందరి ఆశలు ఉన్నాయ్. ఇక అటు ఆక్స్ఫ ర్డ్ యూనివర్సిటీ వ్యాక్సిన్‌ను సీరమ్ సంస్థ కోవీషీల్డ్ పేరుతో డెవలప్ చేసింది. ఇప్పటికే దీనికి యూకేలో అత్యవసర వినియోగానికి అనుమతి లభించింది. జైడస్ క్యాడులాతో పాటు... రష్యా వ్యాక్సిన్ స్పుత్నిక్ వీ ట్రయల్స్ కూడా ఇండియాలో కొనసాగుతున్నాయ్. ఐతే ఇందులో ఏ టీకాకు అనుమతి ఇవ్వబోతున్నారన్ది ఆసక్తికరంగా మారింది.

# ముందే వచ్చిన సంక్రాంతి

పేదోడి ఏళ్ల నాటి సొంతింటి కల సాకారం

జగనన్న తో అమిరిన గూడు : ఉప సభాపతి కోన రఘుపతి



**బాపట్ల, ప్రజాపాలన :** చరిత్రలో ఎన్నడూలేని విధంగా బాపట్ల లో 3,472 మందికి సొంత ఇంటి కల నెరవేరింది. అంతే కాకుండా ఇంటి పట్టాతో పాటు ఇల్లు నిర్మాణానికి ఒక్కొక్కరికి 1,80,000 రూపాయలు నిధులు ఉచితంగా మంజూరు చేస్తూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేరిట మంజూరు పత్రాలు సైతం అందజేస్తున్నారు. ఇళ్ల నిర్మాణ విషయమై లబ్ధిదారులకు మూడు అవకాశాలు ఇచ్చారు. ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వడం, 2- లబ్ధిదారుడే ఇల్లు నిర్మించుకోవాలి అంటే నిధులు మంజూరు చేయడం, 3- లబ్ధిదారులుకు సగం ధరకే మెటీరియల్‌కు సంబంధించి నిధులు బ్యాంక్ ఖాతాలో జమ చేయటం జరుగుతుంది. ఇప్పటికి 1638 మందికి లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను ఇవ్వగా,ఇంకా 1834 పై చిలుకు ఇవ్వవలసి ఉన్నది ,ఇది ఒక నిరంతర పక్రియ, ఇల్లు లేని ప్రతి పేదవాడు తన వద్దా ఉన్న బియ్యం కార్డు ఆధార్ కార్డు సహాయంతో సచివాలయం లో అర్జీ పెట్టుకోవాలి అర్జీ పెట్టుకున్న 90 రోజుల కలవ్యవధి లో సచివాలయ సిబ్బంది ఉన్నత అధికారులు సమీక్షించి అర్జీ దారుడు అర్హుడైతే సొంత ఇంటిని మంజూరు చేస్తారు, మాకు రాలేదు అని ఎవరు అధైర్యా పడవలసిన పని లేదు, అర్హులైతే అందరికి జగనన్న గూడు తోడు అన్ని అమరుతాయి అని మన ఉపసభాపతి కోన రఘుపతి తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన ఇళ్లు లేని పేదలందరికి జగనన్న ఇళ్ళ పట్టాలు – 2,3,4,5,6,7,8,17 వార్డుల లబ్దిదారులకు పంపిణి చేశారు ఇళ్ల పట్టాల తో పాటు ఇళ్ల పట్టాలు పొందిన ఆడపడుచులందరు సుఖ సంతోషాలతో నిత్యం భోగభాగ్యలతో తులాతుగాలని,పసుపు కుంకుమ, తాంబూలం తో పట్టాలు ఇవ్వటం జరిగింది, మీ సంతోషమే మా సంతోషం అన్నారు మనందరం సమష్టి కృషితో జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారుల సమష్టి సహాయ, సహకారాలు, సూచనలతో ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తాం. అధికారుల పర్యవేక్షణలో, పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలతో ఇళ్ల నిర్మిచ్చుకుందాం అన్నారు. ప్రతి పేదవాడి ఇంట్లో పండుగ వాతావరణాన్ని చూడాలి వాళ్ళ కళ్ళల్లో సంతోషాన్ని నింపాలి'అన్నారు

# గత పాలకులు గ్రామాల అభివృద్ధిని విస్మరించారు

ధూళిపాళ్ళ నరేంద్ర తన సొంత గ్రామానికి ఏమి చేసారో చెప్పాలని నిలదీసిన ఎమ్మెల్యే కిలారి రోశయ్య

అవినీతి ఆరోపణలు చేయడం కాదు దమ్ము, ధైర్యం ఉంటే నిరూపించాలి నరేంద్రకు మరోసారి సవాలు విసిరిన ఎమ్మెల్యే కిలారి

తన దగ్గర దమ్ము ధైర్యం టన్నులు టన్నులు ఉందని హెచ్చరిక



**పొన్నూరు, ప్రజాపాలన :** గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని, గత పాలకులు గ్రామాలను ఏమి అభివృద్ధి చేసారో చెప్పాలని లిపొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్యలి గత ప్రభుత్వాన్ని నిలదీశారు. పొన్నూరు మండల పరిధిలోని బ్రహ్మణ కోడూరు, జూపూడి, గోళ్ళమూడి పాడు, చింతలపూడి, పెదపాలెం గ్రామాలలో బుధవారం నిర్వహించిన ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి రోశయ్య పాల్గొని మాట్లాడారు. పొన్నూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తన సొంత గ్రామానికి ఏమి చేయలేకపోయాడని, ఆయన ధ్యాసంతా సంగం డెయిరీ పైనే ఉందని, అవినీతి ఆరోపణలు చేయడం సరికాదని వాటిని నిరూపించే దమ్ము, ధైర్యం ఉండాలని, నీ దగ్గర ఉందా అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మరోసారి సవాల్ విసిరారు. అటువంటి దమ్ము, ధైర్యం నా దగ్గర టన్నులు టన్నులు ఉందని ఎమ్మెల్యే కిలారి హెచ్చరించారు. గత ప్రభుత్వానికి పని తక్కువ ప్రచారం ఉక్కువని, ఎప్పుడైనా ఎక్కడైనా నివేశనా స్థలాలు లేనివారికి ఒక్క సెంటు స్థలాన్ని ఇచ్చిన దాఖలాలు ఉన్నా యా? అని లిఎమ్మెల్యే కిలారి రోశయ్యలి ప్రశ్నించారు.

చేరువులలో మట్టిని తవ్వుకోవడం, దేనిపైనైనా ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు పెట్టి భయంబ్రాంతులకు గురిచేయడం వంటి కార్యక్ర మాలు తామేప్పుడు చేయలేదని, మేము అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొందని ఎవెమ్మెల్యే కిలారి రోశయ్య పేర్కొన్నారు. తమ ప్రభుత్వం నిస్వార్థంగా పాలన అందిస్తుందని, సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికి వాలేంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత కూడా మా ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే కిలారి రోశయ్య పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి వహించారని, విద్యతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న నేపథ్యంలో అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ఇంగ్లీష్ మాధ్యమాన్ని కుడా ప్రవేశపెట్టనున్నారని లిఎమ్మెల్యే కిలారి రోశయ్యలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను, ఇళ్ల నిర్మాణానికి మంజూరైన పట్టాలను అందించారు. అనంతరం ఇళ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.

# బంగారు నగల చోరిలో నిందితురాలు అరెస్ట్



**వేటపాలెం ప్రజాపాలన :** బంగారు నగల చోరిలో నిందితురాలును గురువారం చీరాల నల్లగాంధీ బొమ్మ సెంటర్లో ఇన్స్పెక్టర్ కె కమలాకర్ సిబ్బందితో కలిసి మధ్యాహ్నం 02.00 గంటలకు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చీరాల డిఎస్పి శ్రీకాంత్ మాట్లాడుతూ ఇటీవల వేటపాలెం మండలంలో పందిళ్లపల్లి నుంచి వేటపాలెంకు ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ బ్యాగ్ లో ఉన్న సుమారు రూ. 8,80,000/- విలువ గల 22 సవర్ల బంగారు ఆభరణాలు దొంగతనానికి గురి కావడం జరిగిందన్నారు. తనతో అటోలో ప్రయాణించి రామన్నపేట శివాలయం దగ్గర దిగిన మహిళపై అనుమానంతో ఫిర్యాదు చేయడంతో వేటపాలెం పోలీసు స్టేషన్ లో Cr. No. 242/2020 u/s 379 IPCగా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం తన ఆదేశాల మేరకు నిందితురాలిని పట్టుకోవడానికి చీరాల రూరల్ ఇన్స్పెక్టర్ రోశయ్య పర్యవేక్షణలో వేటపాలెం సబ్ ఇన్స్పెక్టర్ కమలాకర్ ఆద్వర్యంలో ఒక టీమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గురువారం చీరాల రూరల్ ఇన్స్పెక్టర్ రోశయ్యకు వచ్చిన సమాచారం మేరకు వేటపాలెం సబ్ ఇన్స్పెక్టర్ కె కమలాకర్ వారి సిబ్బంది నక్కల వేంకటేశ్వర రావు, చైతన్య, రవి, నారప రెడ్డి, మహిళా సిబ్బంది సునీత, రాణి లతో చీరాల నల్లగాంధీ బొమ్మ సెంటర్లో నిందితురాలిని అదుపులోకి తీసుకోని ఆమె దొంగిలించిన వస్తువులన్నిటిని స్వాధీన పరచుకున్నారన్నారు. నిందితురాలు కావాటి వరలక్ష్మి పై ప్రస్తుతం చాలా చోట్ల కేసులు పెండింగ్ ఉన్నయని, నిందితురాలిని కరోన టెస్ట్ అనంతరం కోర్టులో హాజరు పరచవలసి ఉన్నదన్నారు. ఈ కేసును ఛేదించడానికి కృషి చేసిన వారందరిని జిల్లా ఎస్పి సిద్ధార్ కౌసిల్ అభినందించడం జరిగిందన్నారు.

# ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు జర్నలిస్ట్ సమస్యలపై పోరాటం చేస్తాం

*జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్*



**గోనెగండ్ల, ప్రజా పాలన న్యూస్ :** పాత్రికేయుల అక్రిడిటేషన్ విషయం లో ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించేందుకు వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు పెట్టి వదిలేయడం, 50 మందితో ధర్నా చేయడం వంటి చర్యలతో జర్నలిస్టులకు న్యాయం జరగదు.

నిజంగా పాత్రికేయుల కోసం ఉద్యమించే సంఘాలు ఉం టే ఆయా సంఘాల జిల్లా కార్యవర్గా లతో మాట్లాడి జిల్లా స్థాయిలో వివిధ రూపాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టాలి. ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న రైతు నిరసనలను స్ఫూర్తిగా తీసుకుని పాత్రికేయ సంఘాలు ముందుకు రావాలి. అలా రాలేదంటే ఇవి పాత్రికేయ సంఘాలు కావు. పాత్రికేయులను కాక వికలం చేసే ప్రయత్నాలను జర్నలిస్టుల హక్కులను కాల రాసే ప్రయత్నాలును పాత్రికేయ సంఘాలు అడ్డుకోవావాలి. విడివిడిగా ధర్నాలు చేస్తే సరిపోదు పెన్ డౌన్ కార్యకామాలు చేపట్టాలి. అందుకు యాజమాన్యాలను ఒప్పించాలి.

సంఘాలన్నీ కలసి డిఫేన్స్ కమిటీగా ఏర్పాడాలి. జర్నలిస్ట సంక్షమ ప్రయేజనాలకోసం కలసి ముందుకు సాగల్సిన ఆవశ్యకతను గుర్తించండి. అదేవిధంగా జర్నలిస్ట్ మిత్రులు మనల్ని కాదులే పక్కవాడికే అన్న భ్రమను వీడి జర్నలిస్ట్ సంఘాలకు మద్దత్తుగా పాల్గొనాలి. ఏవి ఉచితంగా రావు ఆకత్తి మన మీదకు రావచ్చు. భేషాలకు పోకుండా అందరితో కలసి పోరాటాలు చేయండి. లేదా మనఉనికిని కోల్పోయే ప్రమాదం ఉంది.

# ఎస్సీ ఎస్టీ కమీషన్ ఓఎస్డి ఆర్. సుబ్బారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిబిపిఎస్ నాయకులు



**అమరావతి, ప్రజాపాలన :** ఎస్సీ ఎస్టీ కమీషన్ ఓఎస్డి ఆర్. సుబ్బారావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువాతో సన్మానించిన.రాష్ట్ర డిబిపిఎస్ అధ్యక్షులు అన్నవరపు నాగేశ్వర రావు.ఆయన మాట్లాడుతూ దళిత బహుజన ఫ్రంటుకు వెన్నెముకగా నిలచి డిబిపిఎస్ సంఘ గౌరవాధ్యక్షులుగా ఎంతో సహకరిస్తూ దళితులు అభ్యున్నతికి పాటుపడుతున్నారని, వారు నూతన సంవత్సరంలో మరింత ఆరోగ్యంతో వెలుగొందాలని అకాక్షించారు. ఇంకా ఈ సన్మాన కార్యక్రమం లో నియో బుద్ధిష్ట్ (ఆర్ పి ఐ) భీంరేడ్ శేషు,ఎస్ ఎస్ సి సి ఐ జిల్లా నాయకులు పోలిమెట్ల జయరాజు,డిబిపిఎస్ నాయకులు గాలి దుర్గాప్రసాద్, జడా సునీల్ కుమార్,పోతులవెంకట్రావు, అన్నపురెడ్డి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరునికి సమన హక్కు కల్పిస్తాం: తహశీల్దారు



**వేటపాలెం, ప్రజాపాలన :** సమాజంలో పౌరులందరికి భారత దేశ రాజ్యాంగం సమన హక్కు కల్పించిందని వేటపాలెం తహసీల్దారు కె ఎల్ మహేశ్వరరారు అన్నారు. సివిల్ రైట్స్ డే పురస్కారించుకొని గురువారం మండల పరిధిలోని దేశాయ్ పేట పంచాయతి ఎస్ సి కాలనీలో జరిగిన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ సి కాలనీ ఉన్న కుటుంబాలకు ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రధానంగా ఇళ్ళ స్థలాలు, సానిటైజేషన్ సమస్యల గురించి ప్రస్తావించిగా త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చానన్నారు. అలాగే స్మశాన భూమి పరిధులు తెలియక కొన్ని ఇబ్బందులు పడుతున్నామని స్మశాన భూమిని సేర్వేయ్ చేయాలనీ కోరారన్నారు. అనంతరం మండల ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అనంత లక్ష్మి, వేటపాలెం ఎ ఎస్ ఐ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ఆవిర్భావ దినోత్సవం



**గుంటూరు, ప్రజాపాలన :** విద్యుత్ శాఖ కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో పనిచేసి సిబ్బందికి రేపటి నుండి న్యూ సర్వర్ అందుబాటులోకి రానున్నది అని సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ చైర్మన్ మరియు యం. డి పద్మా జనార్ధన్ రెడ్డి విజయవాడలో జరిగిన సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ మూడు జిల్లాల్లో ఉన్న విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు, అందించడం, అదేవిధంగా ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కరించడం, చేపట్టడం జరిగింది అని అన్నారు. సి. పి. డి. సి. యల్ అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతిఒక్కరు తోడ్పాటు అందించాలి అని, ముఖ్యంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెూహన్ రెడ్డి నాయకత్వం లో విద్యుత్ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో విద్యుత్ శాఖ ప్రగతి పథంలో నడుస్తోంది అని అన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలతో సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ కెలండర్ మరియు డైరీ ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి గారు,ప్రిన్సిపల్ సెక్రటరీ ఎనర్జి ట్రాన్స్కో సి.యమ్. డి శ్రీకాంత్ నాగులా పల్లి, ట్రాన్స్కో జె. యం. డి. శ్రీధర్ రెడ్డి, ఈ. పి. డి. సి. యల్ సి. యం. డి నాగలక్ష్మి, యస్. పి. డి. సి. యల్. సి యమ్. డి హరనాథ్ రావు చేతులు మీదుగా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ఉన్నతాధికారులు ఉద్యోగుల పాల్గొన్నారు.




ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 1 జనవరి 2021

# ముందు 'మహానది-గోదావరి' కానివ్వండి

మహానది (మణిభద్ర) గోదావరి (ధవళేశ్వరం) అనుసంధానం జరిగితే 823 కిలోమీటర్ల కాలువ వస్తుంది. 430 టీఎంసీలు మహానది నుంచి తరలించి మార్గం మధ్యలో ఒడిషా, ఆంధ్రప్రదేశ్‌లకు 200 టీఎంసీలు సరఫరా చేస్తారు. 230 టీఎంసీలు ధవళేశ్వరం చేరుతాయి. ఈ పథకం అమలు జరిగితే గోదావరి-కావేరి అనుసంధానం సులభతరమౌతుంది. మరి మహానది-గోదావరి అనుసం ధానాన్ని వదలి పెట్టి గోదావరి కృష్ణ సోమశిల కావేరి అనుసంధానం వైపు కేంద్రం మొగ్గు చూపడంలో ఔచిత్య ముందా?

సహజ వనరుల సంక్షోభాన్ని అధిగమించేందుకు భగీరథ కృషి అవసరం. సాగుజలాల లోటుతో అల్లల్లాడుతున్న తమిళ ప్రజలు పాలకుల నుంచి అటువంటి కృషినే కోరుకొంటున్నారు. ఇదిగో, మేము ఉన్నాం అంటూ గోదావరి--కావేరి జీవనదుల అనుసంధానానికి కేంద్రంలోని బీజేపీ సర్కార్ హడావుడి చేస్తోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఆసన్నమయ్యాయి కదా గోదావరి- కావేరి అనుసంధానం విషయమై ఇటీవల 'జాతీయ జల అభివృద్ధి సంస్థ' సమావేశంలో చర్చ జరిగింది. గోదావరి బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల అభిప్రాయా లను కేంద్రం కోరింది. శుభ పరిణా మమేమంటే ఉభయ తెలుగు రాష్ట్రాలు ఈ అనుసంధానాన్ని వ్యతిరేకించాయి.

ఛత్తీస్‌గఢ్ వాటా నుంచి తమిళనాడుకు గోదావరి జలాలు తరలించాలని గతంలో నితిన్ గడ్కరీ ఆలోచన చేశారు. ఇప్పుడు ఛత్తీస్‌గఢ్ కూడా అందుకు నిరాకరించింది. మహానది-గోదావరి అనుసంధానం జరిగితే గోదావరి- కావేరి అనుసంధానానికి అంగీకరిస్తామని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెగేసి చెప్పాయి. గోదావరి నదీ జలాల్లో తమ వాటా విషయమై తెలుగు రాష్ట్రాలు వివాదపడుతున్నాయి. గోదావరి జలాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1480 టీఎంసీలు కేటాయించారు. ఇందులో తమ వాటా 967 టీఎంసీలని, ఆంధ్రప్రదేశ్ వాటా 510 టీఎంసీలని తెలంగాణ వాదిస్తోంది. తెలంగాణ వాటా 650 టీఎంసీలూ, తమ వాటా 775 టీఎంసీలూ అని ఆంధ్రప్రదేశ్ వాదిస్తోంది. ఇంతకూ గోదావరిలో నికర, మిగులు జలాల పరిమాణం నిర్ధారణ కాలేదు. ఇప్పుడున్న గణాంకాలు ఒకదానికొకటి సంబంధం లేకుండా వున్నాయి.

ఈ పరిస్థితుల్లో గోదావరి జలాలను తమిళనాడుకు తరలించేందుకు కేంద్రం తలపడుతోంది! ఏ మాత్రం మిగులు జలాలు ఉన్నా దిగువ రాష్ట్రానికి దక్కడం సహజన్యాయం. కనుకనే నవ్యాంధ్ర ప్రభుత్వం కేంద్రానికి తలొగ్గడం లేదు. కృష్ణలో క్రమేణా నీటి లభ్యత తగ్గిపోతున్న నేపథ్యంలో ముమ్ముందు రాష్ట్రంలో మెట్ట ప్రాంతాలకు గోదావరి జలాలే గత్యంతరమన్న వాస్తవాన్ని ఆంధ్రులు విస్మరించకూడదు.

మోదీ మొదటి ప్రభుత్వంలో జలవనరుల శాఖ మంత్రిగా ఉన్న నితిన్ గడ్కరీ గోదావరి- కావేరి అనుసంధానానికి పలు విధాల ప్రయత్నించారు. అప్పట్లో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ అనుసంధాన ప్రతిపాదనకు ససేమిరా అన్నారు. మహానది-గోదావరి అనుసంధానం జరిగితే తప్ప ఇచ్చంపల్లి- సాగర్ అనుసంధానానికి అంగీకరించేది లేదని ఆయన స్పష్టం చేశారు. 2019లో సార్వత్రిక ఎన్నికలు ముగియగానే గోదావరి- కావేరి అనుసంధానం డిపిఆర్ రెడీగా ఉందని మీడియా వార్తలు వెలువడ్డాయి. జాతీయ జల అభివృద్ధి సంస్థ సమావేశాలు జరిగిన ప్రతిసారీ నదుల అనుసంధానంపై కేంద్రం గోదావరి బేసిన్ రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోంది. 2020 డిసెంబర్ 8న జరిగిన 'జాతీయ జల అభివృద్ధి సంస్థ' సమావేశం గోదావరి-కావేరి అనుసంధానానికి మూడు ప్రతి పాదనలు చేసింది. అవి: (1) ఇచ్చంపల్లి-సాగర్-సోమశిల-కావేరిబీ (2) అఖినేపల్లి-సాగర్-సోమశిల-కావేరిబీ (3) జానంపేట-సాగర్-సోమశిల-కావేరి. ఈ అనుసంధానాల్లో ఏది అమలు జరిగినా గోదావరి నుంచి 247 టీఎంసీలు తరలించుతారు. ఇచ్చంపల్లి -అఖినేపల్లి నుంచి తరలించితే ఆంధ్రప్రదేశ్‌కు కేవలం 81 టీఎంసీలు మాత్రమే లభ్యమవుతాయి. తెలంగాణకు 66 టీఎంసీలు, తమిళనాడుకు 83 టీఎంసీలు దక్కుతాయి. జానంపేట పథకం అమలు జరిగితే ఆంధ్రప్రదేశ్‌కు 108 టీఎంసీలు, తెలంగాణకు 39 టీఎంసీలు, తమిళ నాడుకు యథావిధిగా 83 టీఎంసీలు తరలించాలని కేంద్రం ప్రతిపాదన చేసింది. అయితే ఆంధ్రప్రదేశ్ మరో ప్రతిపాదన చేసినట్లు చెబుతున్నారు. గోదావరి- (పోలవరం) కృష్ణ -బనకచర్ల క్రాస్ పథకం నుండి తమిళ నాడుకు గోదావరి జలాలు తరలించాలని కోరినట్లు చెబుతున్నారు. గోదావరి- పెన్నా అనుసంధానానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసలు లేవు. కాబట్టి తమిళ నాడుకు గోదావరి జలాలు తరలించడాన్ని అంగీకరించి పనిలో పనిగా రాష్ట్రంలో నదుల అనుసంధానం పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లుంది.

ఈ ప్రతిపాదన కేంద్రప్రభుత్వానికి ఎంత వరకు ఆమో దయోగ్యమో? నిజానికి తెలంగాణతో కలసి ప్రతిపాదించిన నదుల అనుసం ధాన పథకానికీ, దీనికి పెద్ద తేడా లేదు. ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే దక్కవ లసిన మిగులు జలాలు తెలంగాణకు బదులు తమిళనాడుకు ఇచ్చినట్లవు తుంది.

గోదావరి-కావేరి అనుసంధానం ప్రతిపాదన తెర మీదకు వచ్చినపుడల్లా మహానది-గోదావరి- అనుసంధాన ఆవశ్యకత ముందుకు వస్తోంది.

1989లో జాతీయ జల అభివృద్ధి సంస్థ మహానది-కావేరి అనుసంధానానికి తొమ్మిది పథకాలను ప్రతిపాదించినది. 1901-02 నుండి 1981-82 వరకు ప్రవాహ గణాంకాల మేరకు గోదావరిలో 75 శాతం నీటి లభ్యత కింద శ్రీరాం సాగర్ నుంచి దిగువ భాగంలో 2337.59 టీఎంసీల నీటి లభ్యత వుందని అంచనా వేసింది. తదనుగుణంగా ఇచ్చంపల్లి వద్ద 717.84 టీఎంసీల మిగులు జలాలు వుంటాయని కూడా తేల్చారు. ఈ సర్వే ప్రకారం దక్షిణ భారత దేశంలో తొమ్మిది అనుసంధానాలను జాతీయ జల అభివృద్ధి సంస్థ ప్రతి పాదించింది. అవి: (1) మహానది- (మణిభద్ర) గోదావరి (ధవళేశ్వరం)బీ (2)గోదావరి (పోలవరం)- కృష్ణ (ప్రకాశం బ్యారేజీ) 3)గోదావరి (ఇచ్చంపల్లి) కృష్ణ (సాగర్) -4) గోదావరి (ఇచ్చంపల్లి) కృష్ణ (పులిచింతల)- 5)కృష్ణ (ఆల్మట్టి) పెన్నా- 6) శ్రీశైలం సోమశిల -7) సాగర్ సోమశిల- 8) సోమశిల కావేరి- 9) కావేరి వైగయ్ గుండర్. అయితే ఈ అనుసంధానాలకు తగినన్ని నీళ్లు లేవని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఒడిషా అడ్డు చెప్పడంతో ఈ పథకం మూలన పడింది.

ఇదిలా ఉండగా తెలంగాణ ఏర్పడిన తర్వాత జాతీయ జల అభివృద్ధి సంస్థ మరో మారు సర్వే నిర్వహించింది. 1901-02 నుంచి 2010-11 సంవత్సరాల మధ్య ప్రవాహ గణాంకాలు తీసుకొని శ్రీరాం సాగర్ దిగువ భాగంలో 75 శాతం నీటి లభ్యత కింద గోదావరిలో నీటి లభ్యత 2106.5 టీఎంసీలుగా తేల్చింది. గత సర్వేతో పోల్చుకుంటే 231 టియంసిలు తగ్గి పోయాయి. పైగా ఇచ్చంపల్లి వద్ద మిగులు లేక పోగా కిందకు 140 టియంసిలు వదితేనే రెండు రాష్ట్రాల అవసరాలు తీరుతాయని నిర్ధారింప బడింది. ఇలా గోదావరిలో నీటి లభ్యత గురించి భిన్నమైన గణాంకాలు వుండగా ఉభయ తెలుగు రాష్ట్రాల వాటా తేల్చేందుకు ఒక వేపు కొత్త ట్రిబ్యునల్ నియమించుతూ మరో వేపు తమిళ నాడుకు గోదావరి జలాలు తరలించేందుకు కేంద్రం సిద్ధమౌతోంది! మహానది- గోదావరి అనుసంధానానికి ఒడిషా ఏ మాత్రం అంగీకరించడం లేదు. మహానదిలో నీటి లభ్యత లేదని పైగా అనుసంధానం అమలు జరిగితే తమ భూభాగం ఎక్కువ ముంపునకు గురౌతుందని ఒడిషా చెబుతోంది. కేంద్ర ప్రభుత్వం కూడా మహానది ప్రస్తావన పక్కన బెట్టి గోదావరి కావేరి అనుసంధానం గురించే ఆలోచన చేస్తోంది. మహానది (మణిభద్ర) గోదావరి (ధవళేశ్వరం) అనుసంధానం జరిగితే 823 కిలోమీటర్ల కాలువ తవ్వబడుతుంది. 430 టీఎంసీలు మహానది నుంచి తరలించి మార్గం మధ్యలో ఒడిషా ఆంధ్రప్రదేశ్‌లకు 200 టీఎంసీలు సరఫరా చేస్తారు. 230 టీఎంసీలు ధవళేశ్వరం చేరుతాయి. ఈ పథకం అమలు జరిగితే గోదావరి కావేరి అనుసంధానం సులభతం మౌతుంది. ఇప్పుడు కేంద్రప్రభుత్వం మహానది -గోదావరి అనుసంధానం వదలి పెట్టి గోదావరి కృష్ణ సోమశిల కావేరి అనుసంధానం వేపు మొగ్గు చూపుతోంది!

గోదావరి పెన్నా అనుసంధాన పథకానికి చంద్రబాబు ప్రభుత్వం రూపకల్పన చేసింది.

ఆ కారణంగా ఆ పథకాన్ని పక్కన పెట్టడం వివేకం కాబోదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదు గనుక కేంద్ర నిధులకు ఆశపడి, తమిళ నాడుకు గోదావరి నీళ్ళు ఇవ్వాలన్న కేంద్రం ప్రతి పాదనకు తలొగ్గితే ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఇదే సంభవిస్తే గోదావరి- పెన్నా అనుసంధానంతో దక్కే దాదాపు 300 టీఎంసీల స్థానంలో రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాలకు 100 టీఎంసీలకు మించవు. ఇక గోదావరి- పెన్నా అనుసంధానం గురించి మాట్లాడనవసరం లేదు.

# విదేశీ ఆగ్రో - బిజినెస్ సంస్థల నుండి రానున్న ముప్పు

రైతుల పోరాటం రెండో నెలలోకి ప్రవేశించింది. వారి మనుగడపై తీవ్ర ప్రభావం చూపనున్న కొత్త వ్యవసాయ చట్టాలను ఆ రైతులతోచర్చించకుండానే మోడీ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ ఉద్యమం ఒక కొత్త చరిత్రను సృష్టిస్తోంది. ఇదేదో కేవలం మద్దత్తు ధరలకోసమే జరుగుతున్న ఆందోళన అని అనుకుంటే పొరపాటు. ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీ కి సంబంధించిన ప్రజా వ్యవస్థను కాపాడుకోవడం కోసం జరుగుతున్న పోరాటం ఇది. మన దేశ ఆహార ధాన్య ఉత్పత్తి ప్రధానంగా ఉత్తర భారత దేశంలో జరుగుతుంది. ఆ ఉత్పత్తి ఆర్థికంగా గిట్టుబాటు అయేలా చూడడం అవసరం. అలా జరగకపోతే ఆహార ధాన్యాల సేక రణ, పంపిణీ కొనసాగడం అసాధ్యం అయిపోతుంది. ప్రస్తుత ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎన్ని లోపాలున్న ప్పటికీ దేశంలో ని అత్యధిక జనాభాకు ఎంతో కొంత ఆహార భద్రత కల్పిస్తున్నది ఈ వ్యవస్థే.

**మళ్ళీ వలస పాలన నాటి రోజులు వస్తాయా?**

మన వంటి ఉష్ణ, సమ శీతోష్ణ ప్రాంతాల్లో పండే చాలా పంటలు అమెరికా, కెనడా, యూరపియన్ యూనియన్ దేశాలలో పండవు. ఇక్కడ పండే ఆ పంటలకు ఆ దేశాలలో చాలా డిమాండ్ ఉంది. అక్కడి వాతావరణంలో ఏడాదికి ఒక్క పంట మాత్రమే పండించే వీలుంది. ఆ విధంగా అక్కడ పండించే ఆహార ధాన్యాలు, డెయిరీ ఉత్పత్తులు కుప్పలుతెప్పలుగా పేరుకుపో యి ఉన్నాయి. ఈ మిగిలిపోతున్న నిల్వలను అమ్ముకోడానికి ఆ దేశాలకు మార్కెట్ కావాలి. అందుకోసం గత రెండు దశాబ్దాలుగా అమెరికా, ఇతర యూరోపి యన్ యూనియన్ దేశాలు మూడవ ప్రపంచ దేశాలపై నిరంతరాయంగా వత్తిడి తెస్తున్నాయి. అందులో భాగంగానే మన దేశంలో ప్రభుత్వ సంస్థల ద్వారా ధాన్య సేకరణ చేయడం మానుకోవాలని, తమ వద్దనుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవాలని, ఇక్కడి భూముల్లో ఆహార పంటలు పండించే బదులు ఎగుమతులకు పనికివచ్చే ఇతర పంటలను పండించాలని, అందుకోసం కాంట్రాక్టు వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని వత్తిడి చేస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే వలస పాలన నాటి ఆర్థిక పరిస్థితులను తిరిగి తీసుకురావాలని యత్నిస్తున్నాయి.

ఆసియా లోని ఫిలిప్పీన్స్ నుండి ఆఫ్రికాలోని బోత్స్వానా వరకూ డజన్లకొద్దీ దేశాలు ఈ వత్తిడులకు లంగిపోయాయి. తమ దేశాలలోని ఆహార ధాన్యాలను అమెరికా, ఇ.యు. దేశాలకు ఎథనాల్ ఉత్పత్తి నిమిత్తం మళ్ళించాయి. 2007 నాటికల్లా ప్రపంచ మార్కెట్‌లో ఆహార ధాన్యాల ధరలు మూడు రెట్లు పెరిగాయి. ఆహార ధాన్యాలకోసం దిగుమతులమీద ఆధారపడవలసిన పరిస్థితిలో ఉన్న 37 దేశాలలో తిండిగింజలకోసం అల్లర్లు, లూటీలు పెద్ద ఎత్తున జరిగాయి. ప్రధానం గా పట్టణ ప్రజానీకం తిండిగింజలు కొనలేక దుర్భర దారిద్ర్యంలోకి దిగజారారు.

దేశ ఆహార భద్రత అనేది ప్రపంచ మార్కెట్ దయాదాక్షిణ్యాలకు వదలిపెట్టాల్సిన విషయం కాదు. ప్రభుత్వం ఆహారధా న్యాలను నిల్వచేయరాదంటూ అదేపనిగా వస్తున్న వత్తిడులకు ఒక దశాబ్దం క్రితం ప్రభుత్వం దాదాపు లంగిపోయింది. 2002-2008 మధ్య కాలంలో ధాన్య సేకరణ ధరలను పెంచలేదు. దాంతో రైతుల ఆహార ధాన్యాల ఉత్పత్తిలో పెరుగుదల లేకుండా స్తంభించింది. 2008లో తెలివి తెచ్చుకుని ధాన్యసేకరణ ధరను ప్రభుత్వం పెంచింది. అప్పుడు పంజాబ్ రైతులు మళ్ళీ ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచారు. దాంతో నిల్వలు కూడా పెరిగాయి. కాని ప్రజల కొనుగోలు శక్తిని పెంచే చర్యలేవీ చేపట్టనందువలన, వారు ఎక్కువగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేయలేకపోయారు. ఆ తర్వాత 2016లో చేపట్టిన పెద్దనోట్ల రద్దు ప్రజల ఆదాయాన్ని బాగా దెబ్బ తీసింది. దానినుండి కోలుకోక మునుపే వచ్చిపడిన ఆర్థిక సంక్షోభం, అదే సమయంలో విరుచుకుపడిన కరోనా విలయం ప్రజల కొనుగోలు శక్తిని, నిరుద్యోగాన్ని గతంలో ఎన్నడూ లేనంత దిగువ స్థాయికి దిగజార్చాయి.

మార్కెట్ దోపిడీకి బలౌతున్న రైతులు

వారివైపునుండి ఎటువంటి లోపమూ జరగకపోయినా, రైతులు మాత్రం మార్కెట్ దోపిడీకి, ప్రపంచ మార్కెట్ లోని ధరల ఎగుడు దిగుడు లకు గురై మోయలేని రుణ భారాన్ని, దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. పంజాబ్ లోని ఒక్క గ్రామంలోనే ఆత్మహత్యలు చేసుకున్న రైతుల భార్యలు 57 మంది వితంతువులుగా బతుకులీడుస్తున్నారు!

ఈ సంపన్న దేశాలు తమ దేశాలలోని రైతులకు భారీగా సబ్సిడీలు ఇస్తున్నాయి. కాని మూడో ప్రపంచ దేశాలలో మాత్రం రైతులకు ఎటువంటి సబ్సిడీలూ ఇవ్వరాదంటూ నిబంధనలు పెట్టి ఒప్పందాలు చేసుకోమంటూ వత్తిడి చేస్తున్నాయి. దీని పర్యవసానాల గురించి పెద్దగా పట్టించు కోకుండానే భారత దేశంతో సహా అనేక మూడవ ప్రపంచ దేశాలు ఆ ఒప్పందంపై సంతకాలు చేసేశాయి! అమెరికాలో కేవలం 20 లక్షల మంది రైతులున్నారు. ఆ దేశంలో ఉత్పత్తి అయే పంట విలువలో దాదాపు సగం మేరకు వారికి అక్కడి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. ఐతే ఇందుకు తన వార్షిక బడ్జెట్‌లో అయే ఖర్చు 1 శాతం మాత్రమే. మరి మన దేశంలో 12 కోట్లమంది రైతులున్నారు. వారు పండించే పంట విలువలో నాలుగో వంతు వరకైనా సబ్సిడీగా ఇవ్వాలంటే మన వార్షిక బడ్జెట్‌లో 50 శాతం ఖర్చవుతుంది. ఇది అసాధ్యం. అటువంటి పరిస్థితుల్లో మన రైతులు సంపన్న దేశాల రైతులతో ఏ విధంగా పోటీ పడగలుగుతారు?



న్యాయమైన ధరనే రైతులు కోరుతున్నారు

మన రైతులు ప్రభుత్వంనుండి ఎటువంటి దయాధర్మ భిక్షనూ ఆశించడం లేదు. ఈ దేశ అవసరాలను తీర్చే కీలకమైన పంటలను వారు పండిస్తున్నారు. ఆ పంటలు పండించడానికి అయ్యే ఖర్చుతోబాటు తమ కనీస అవసరాలు తీరే విధంగా ఆ పంటలకు ధర చెల్లించాలని మాత్రమే వారు కోరుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కనీస మద్దత్తు ధర కల్పించడమొక్కటే ఆచరణ సాధ్యమైన పరిష్కారం. పంజాబ్ లో భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. తక్కువ నీటితో పంటలను పండించే కొత్త పద్ధతులను ప్రవేశ పెట్టడం దానికి పరిష్కారం అవుతుంది కాని వరి పంట విస్తీర్ణాన్ని తగ్గించుకోవడం పరిష్కారమా? తలనెప్పి వచ్చిందని చెప్పి ఎవరైనా ఆ తలనే తెగనరుక్కుంటారా?

కాని ఈ మద్దతు ధర విషయంలోనే సంపన్న దేశాలు పట్టుబట్టి తమ మాట నెగ్గించుకునే విధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. 2018 మేలో ప్రపంచ వాణిజ్య సంస్థ లో వ్యవసాయం ఒప్పందం మీద జరిగిన చర్చల్లో 198688 నాటికున్న పంట ఉత్పత్తి ధరలను ప్రామాణికంగా నిర్ణయించారు. ఆనాటికి ఒక డాలరు విలువ రూపాయల్లో రు.12.5 మాత్రమే. అదే మారకపు రేటుతో లెక్కగట్టి 201314లో వరికి రు. 235 గాను, గోధుమకు రు.354గాను కనీస మద్దత్తు ధర నిర్ణయించారు! వాస్తవంగా ఆనాటికి ఉండాల్సిన మద్దత్తు ధర వరికి రు. 1348, గోధుమకు రు. 1386. తేడా దాదాపు రు.1000 ఉంది. అనుమతించిన 10 శాతం మద్ధత్తు కన్నా ఇది 77 శాతం ఎక్కువగా ఉందని, ఇది ఒప్పంద ఉల్లంఘన కింద వస్తుందని, భారత దేశం ఇందుకు ఆంక్షలు ఎదుర్కోవలసివుంటుందని అమెరికా హెచ్చరించింది.

నిజానికి 2013-14నాటికి డాలరు రూపాయి మారకపు రేటు రు.60.5 ఉంది. ఆ లెక్కన చూస్తే ప్రభుత్వం పండిన పంటకు అయే ఖర్చునైనా మద్దత్తు ధరగా ప్రకటించలేదని స్పష్టం అవుతుంది. కాని దానిని కూడా సహించే స్థితిలో అమెరి కాలేదు.

**వాస్తవ పరిస్థితి**

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగానే ఆహార ధాన్యాల డిమాండ్ పడిపోయింది. గోధుమ, వరి ధరలు గతంలో లేనంత తక్కువ స్థాయికి అంతర్జాతీయంగా పడిపోయాయి. సంపన్న దేశాలు తమ రైతులకిచ్చే సబ్సిడీలు అత్యంత ఎక్కువ స్థాయికి చేరుకున్నాయి. కనుక ఎలాగైనా తమవద్ద పేరుకుపోయిన నిల్వలను వదిలించుకోవాలని ఆ సంపన్న దేశాలు చూస్తున్నాయి. ఇటువంటిదశలో మోడీ ప్రభుత్వం ఈ కొత్త వ్యవసాయ చట్టాలను తెచ్చింది. వీటివలన మన బడా కార్పొరేట్లు బాగా ప్రయోజనం పొందుతారని రైతులు వేసిన అంచనా వాస్తవమే. ఐతే అంతకన్నా ఎక్కువగా విదేశీ అగ్రో బిజినెస్ కార్పొరేట్ల నుంచిప్రమాదం పొంచివుంది.

పంజాబ్, హర్యానా రైతులు ఇప్పటికే కాంట్రాక్టు వ్యవసాయం అంటే ఏమిటో చవిచూసివున్నారు. కాంట్రాక్టు నిబంధనలకు గాని, ముందుగా ఒప్పుకున్న ధరకు గాని, చెల్లింపులకు గాని కట్టుబడివుంటారన్న గ్యారంటీ ఏమాత్రమూ లేని, అత్యంత శక్తివంతులైన బడా కార్పొరేట్లతో తాము వేగలేమని వారికి తెలుసు. వారికన్నా, ఎంత అసమర్ధంగా నిర్వహిస్తున్నా, ఎంత ఆలస్యంగా చెల్లింపులు చేసినా ప్రభుత్వ సంస్థల ద్వారా నిర్దేశించిన మద్దత్తు ధరకు అమ్ముకోవడమే మేలు అన్న నిర్ధారణకు వారు వచ్చారు. ఈ విషయంలో మన రైతులు నూటికి నూరు శాతమూ సరైన అంచనాకే వచ్చారు. ఒకసారి మార్కెట్ నియంత్రణలు సడలించాక విచ్చలవిడిగా ప్రవేశించేవారు ఈ స్వదేశీ కార్పొరేట్లే కాదు, విదేశీ కార్పొరేట్లు కూడా. ఏదైనా తేడా వస్తే వారిని ప్రభుత్వం కూడా నియంత్రించలేదు. పైగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సేకరణ వ్యవస్థ కాస్తా ధ్వంసం అవుతుంది. దానితోబాటే మద్దత్తు ధర కూడా కనుమరుగౌతుంది.

సంపన్న దేశాలనుండి ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటే మన పేదలకు చౌకగా ఆహారం దొరుకుతుందని అభిప్రాయ పడుతున్న మేధావులున్నారు. సంపన్న దేశాలలో వాహన ఇంధనాల కాలుష్యాన్ని అరికట్టడానికి ఎథనాల్ ఉపయోగించాలన్న వత్తిడి పర్యావరణ ఉద్యమంనుండి వస్తోంది. అందుచేత మరింత ఎక్కువగా ఆహార ధాన్యాలను ఎథనాల్ తయారీకి మళ్లించాల్సివుంటుంది. ప్రస్తుతానికి మనకు ధాన్యం చౌకగానే దిగుమతి కావొచ్చు. కాని ఎథనాల్ తయారీకి మళ్ళించడం పెరుగుతున్నకొద్దీ వాటి ధరలు విప రీతంగా పెరుగుతాయి. మన దేశంలో మన రైతులు పండించే ధాన్యాన్ని వదిలిపెట్టి దిగుమతులపై ఆశలు పెట్టుకోవడం తెలివితక్కువతనమే అవుతుంది. మన రైతుల పట్ల గాని, పేదరికంలో మగ్గుతున్న మన దేశ ప్రజానీకం పట్ల కాని ఏమాత్రం శ్రద్ధ, బాధ్యత ఉన్నా రైతుల డిమాండ్లను అంగీకరించాలి. స్వదేశీ, విదేశీ కార్పొరేట్ల కుట్రలనుండి వారిని కాపాడాలి.

## నా దేశం

నా దేశం నా భారత దేశం
నా దేశం మతం భారతీయం
నా దేశం కులం మానవ కులం
నా దేశం జాతి మానవత్వం
నా దేశం సాధన సమానత్వం
నా దేశం పుడమి పుణ్య భూమి
నా దేశం ధర్మం చేసే ధర్మ భూమి
నా దేశం అన్నికర్మలకు కర్మ భూమి
నా దేశం వేదాలు వల్లించబడిన వేద భూమి
నా దేశం వీరత్వం పొందిన భూమి
నా దేశం సర్వమతాల సమ్మేళనం
నా దేశం పొందెను ప్రపంచాన పౌరసత్వం
నా దేశం సాధించేను భిన్నత్వంలో ఏకత్వం
నా దేశం జీవనదులు పారేటి గడ్డ
నా దేశం పాడి పంటల పురిటి గడ్డ
నా దేశం వీరుల,ధీరుల కన్న జీవ గడ్డ
నా దేశం ధీరవనితల అవని అవనిగడ్డ
నా దేశం వేదాలు,ఉపనిషత్తులువెలసినగడ్డ
నా దేశం పురాణాలకు పుట్టినిల్లు
నా దేశం ఏడు రంగుల హరివిల్లు
నా దేశం పంచభూతాల పొదరిల్లు
నా దేశం పేరు వింటే శత్రుత్వం దద్దరిల్లు
నా దేశం నందు వెలిసే హిమాలయాలు
నా దేశం నిర్మించే ఎన్నో ఆలయాలు
నా దేశం కలిగి ఉండే సుందర ప్రదేశాలు
నా దేశం పొందెను ఎన్నో పేరు ప్రఖ్యాతులు
నా దేశం పుణ్యమూర్తుల జనీత
నా దేశం త్రివేణి సంగమ నదుల పునీత
నా దేశం భిన్న సంస్కృతుల పూజిత
నా దేశం సుందర సరస్సుల భూనిత
నా దేశం రాముడు పాలించిన రాజ్యం
నా దేశం భరతుడు ఏలిన రాజ్యం
నా దేశం సీలవతి సీత పుట్టిన రాజ్యం
నా దేశం రామాయణం చరిత్ర గల రాజ్యం
నా దేశం మహాభారతం వెలసిన భారతం
నా దేశం భాగవతం పలికించిన భారతం
నా దేశం పాండవులు పాలించిన భారతం
నా దేశం పవిత్ర భగవద్గీత కల్గిన భారతం
నా దేశం శ్రీ కృష్ణుని లీలలు కల్గిన భారతం
నా దేశం చేసేను ప్రజలకు మంచిఆలనా
నా దేశం అందించేను సుస్థిర పాలనా
నా దేశం చేసేను ప్రజల కు ధర్మ పాలనా
నా దేశం అందించే ప్రజలకు న్యాయ పాలనా
నా దేశం గర్భమున ధాచిన మణులు ఎన్నో
నా దేశం పొత్తిళ్ళలో పొదిగిన మాణిక్యాలుఎన్నో
నా దేశం కలిగిన భూ స్వరూపాలు ఎన్నో
నా దేశం కలిగి ఉన్న శీతోష్ణస్తితులు ఎన్నో
నా దేశం మాట్లాడే భాషలు కోకొల్లలు
నా దేశం వేసే వేషధారణలు కోకొల్లలు
నా దేశం లో ఉన్న సంస్కృతులు కోకొల్లలు
నా దేశం లో పూజింపబడే దేవుళ్ళు కోకొల్లలు
నా దేశం ఎందరో మహానుభావులకు పుట్టినిల్లు
నా దేశం ఎందరో వలస వాదులకు మెట్టినిల్లు
నా దేశం కూల్చెను సామంతరాజ్యాల కుంపటిల్లు
నా దేశం నిర్మించే భారతదేశం అనే ఒకే పొదరిల్లు
నా దేశం సాధించిన గగన తల విజయాలు
నా దేశం సాధించిన భూ మండల విజయాలు
నా దేశం ఆదరించిన సాంకేతిక విజయాలు
నా దేశం సాగించిన సాగరజల విజయాలు
నా దేశం కలిగి ఉన్న హిమాలయా శిఖరాలు
నా దేశం పై దండెత్తే శత్రువులకవి అవరోధాలు
నా దేశం పొందిఉన్న ముప్పైపుల సముద్రాలు
నా దేశం పై దండెత్తే దుండగులకవి ఆటంకాలు
నా దేశం సెలయేళ్ళు,నదులు కల్గిన పాలధార
నా దేశం వనమూలికలు కలబోసిన జీవధార
నా దేశం అభయారణ్యాలనుప్రేమించే ప్రేమధార
నా దేశం ఇహ,పర లోకాల్లోజయించే ధృవతార
నా దేశం నా భారత దేశం !!!

యం..తారాసింగ్, జిల్లా:నాగర్ కర్నూల్

# నరసరావుపేట ప్రజలకు 2021 నూతన ఆంగ్లసంవత్సర శుభాకాంక్షలు



**నరసరావుపేట, ప్రజాపాలన :** గడచిన 2020 వ సంవత్సరం ప్రపంచంలో కోవిడ్-19 కారణంగా అనూహ్యమైన పరిస్థితులు సంభవించటం జరిగినది. అలాగే మన భారతదేశం లోని ప్రజలు కూడా తీవ్ర ఆరోగ్య,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవటం జరిగినది. ప్రపంచానికే పెనుముప్పుగా వాటిల్లిన కరోనా వైరస్ ను జాతీయ స్థాయిలో సమర్ధవంతమైన నాయకత్వం కారణంగా మన భారతదేశం అతి తక్కువ ప్రాణ,ఆర్థిక నష్టంతో సమర్ధవంతంగా ఎదుర్కోవటం జరిగినది. అలాగే కోవిడ్-19 పై జరిగిన యుద్ధంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ అయిన వైద్యఆరోగ్య సిబ్బంది,శానిటరీ సిబ్బంది,పోలీస్ వ్యవస్థ,విద్యుత్ శాఖ,రెవిన్యూ శాఖ మరియు ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, సేవాభావాన్ని చాటుకున్న వ్యక్తులు మరియు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజలకు నిరంతరం వార్తలను అందించిన ప్రింట్,ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా మిత్రులను వారి సేవలను ఒక్కసారి స్మరించుకుని వారికి భారతీయ జనతాపార్టీ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేసుకుంటూ, అలాగే మనదేశంలో కరోనా వైరస్ తీవ్ర ప్రభావం చూపిన ప్రాంతాల్లో మన నరసరావుపేట పట్టణం కూడా ఒకటి. మన నరసరావుపేట పట్టణంలో లాక్డౌన్ కారణంగా వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. చాలామంది ప్రైవేట్ ఉపాధ్యాయులు,ఉద్యోగులు, చిన్న, మధ్యతరగతి ప్రజలు,వలస కూలీలు, అలాగే చుట్టుపక్కల రైతాంగం కూడా అకాల వర్షాల వలన పంట దిగుబడి తగ్గి గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోవడం జరిగినది. అలాగే కరోనా వైరస్ కారణంగా అనేక మంది కుటుంబ సభ్యులను కోల్పోవడం,తీవ్ర ఆరోగ్య, ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడం జరిగినది. వారందరి కుటుంబాలకు భారతీయ జనతాపార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ రాబోయే 2021 నూతన ఆంగ్ల సంవత్సరంలో మన నరసరావుపేట ప్రజలందరూ పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భారతీయ జనతాపార్టీ తరుపున హృదయ పూర్వక నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్నాము.

# కోటప్పకొండలో రూ.1.48 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన





**నరసరావుపేట. ప్రజాపాలన :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండలో ప్రతి ఏటా నిర్వహించే రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి శివ రాత్రి వేడుకలను దృష్టిలో ఉంచుకుని స్థానికంగా ఉన్న పలు సమస్యలకు శాశ్వత పరిష్కరం చూపుతో నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేశారు. కోటప్పకొండ రోడ్డుకు ఇరువైపులా సీసీ డ్రైన్స్ నిర్మాణం, డివైడర్ నిర్మాణంతో పాటుగా మొక్కలు నాటి సుందరీకరణ కొరకు 95 లక్షల రూపాయలతో పనులకు శంఖుస్థాపన చేశారు. రాబోవు కోటప్పకొండ శివరాత్రి వేడుకల నాటికి డివైడర్ మరియు సీసీ డ్రైన్స్ నిర్మాణం పూర్తి చేయు విదంగా అధికారులకు ఆదేశాలు జారిచేయటం జరిగిందని తెలియజేసారు. ఇక్కడ శివరాత్రి వేడుకలు రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న తరుణంలో 17 కోట్ల రూపాయలతో జంక్షన్ రోడ్డు విస్తరణ,డబల్ రోడ్ ,సెంట్రల్ లైటింగ్,ఫుట్ రోడ్ నిర్మాణం, పచ్చదనంలో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతతో నిర్మి స్తామని తెలిపారు.అదే విదంగా త్వరలో అన్నదాన సత్రానికి కూడా శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహి స్తామని తెలిపారు. అదే విదంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్య,వైద్యానికి పెద్దపీట వేస్తూ ఈ రెండు రంగాలను అభివృద్ధి చేస్తే రాష్ట్ర అభివృద్ధికి పునాదులు వేయొచ్చని తెలిపారు. ఇదే నేపథ్యంలో నేడు కోటప్పకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు నిర్మాణం మరియు రిపేర్ వర్కులు కొరకు 53 రూపాయలతో శంఖుస్థాపన చేపట్టారు. గతంలో కూడా మన నియోజకవర్గంలో రొంపిచెర్ల మండలం నందు విప్పర్లరెడ్డి పాలెం గ్రామంలో నిర్మాణం కొరకు 1.60 కోట్లతో మరియు రొంపిచెర్ల గ్రామం నందు 86 లక్షల రూపాయలతో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం గదుల నిర్మాణానికి పనులు ప్రారంభించబడ్డాయని తెలిపారు. ఆ త్రికోటేశ్వర స్వామి వారి ఆశీషులతో ప్రజలంతా సుఖ శాంతులతో ,పాడి పంటలతో తుల తూగాలని ,కరోన నుండి రాష్ట్ర ప్రజలంతా సురక్షితంగా బయట పడాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ఆర్ & బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజా నాయక్‌కు సన్మానం



**నరసరావుపేట, ప్రజాపాలన :** ఆంధ్రప్రదేశ్ ఎస్సి, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్ & బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టిన ఆర్ రాజా నాయక్ ను గురువారం ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ రాజా నాయక్ ఆంధ్రప్రదేశ్ ఎస్సి, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోషి యేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సేవలందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లా సెక్రటరీ యం రాఘవులు, జాయింట్ సెక్రటరీ సుబ్బారావు, మున్సిపల్ ఏ ఈ రాములు నాయక్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గోని రాజా నాయక్ ని సన్మానించారు. ఈ సందర్భంగా రాజా నాయక్ మాట్లాడుతూ అసోషియేషన్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనవంతుగా జిల్లాలో అసోషియేషన్ అభివృధికి, ఆలాగే సమాజ అభివృధికి కృషి చేస్తానన్నారు.

# కరోనా వారియర్ 2020 అవార్డు గ్రహీత



**నకరికల్లు. ప్రజాపాలన :** మండల కేంద్రమైన నకరికల్లు లో కరోనా వారియర్ 2020 గా ఎన్నికైన షేక్ నాగూర్ నీ ఘనంగా సన్మాన కార్యక్రమంలో ఎస్సీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు మరియు నేటి యువత అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నకరికల్లు మండలం ఎస్ ఐ పి ఉదయ బాబు ఆయన మాట్లాడుతూ కరోనా కాలంలో నాగూర్ నేటి యువత గ్రూపును స్థాపించి ఎంతోమంది వలస కార్మికులు, ప్రైవేట్ ఉపాధ్యాయులను, గుడి, మసీదు చర్చిలకు శానిటైజర్ లను అందించడం నరసరావుపేటలో కరోనా అధికంగా ఉన్న సమయంలో నిత్యావసర సరుకులను పంపించడం, హైవేలో వెళ్లే లారీ డ్రైవర్ లకు ఆహార భోజన సదుపాయాలు కల్పించడం, ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్న ఒంటరి వారికి బట్టలు మొదలైన నిత్యావసర సరుకులు అందించడంలో కీలక పాత్ర వహించిన షేక్ నాగూరు ని సన్మానించడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి సేవా కార్యక్రమాలు రాబోయే భవిష్యత్తులో ఎన్నో చేయాలని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసినప్పుడే యువతలో మంచి ఆదరణ అభిమానాలు ఉంటాయని తన స్వార్థం కోసం ఎప్పుడూ ఆలోచించని వ్యక్తి నాగూర్ అని ఇలాంటి వ్యక్తులే భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదుగుతారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన బొక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాగూర్ లాంటి వ్యక్తి తనకు పరిచయం కావడం తన సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం చాలా ఆనందంగా ఉందని రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు ఈ సందర్భంగా నేటి యువత గ్రూప్ అడ్మిన్ అయినటువంటి వెంకటసుబ్బయ్య మా మిత్ర బృందం ఈనాటిది కాదని రాబోయే రోజుల్లో నేటి యువత ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని దానాలలో గొప్పవాడు మన నాగూర్ అన్నని దానాలు చేసే వారిని కూడా గుర్తించి వాళ్లందర్నీ ఏకతాటిపైకి తీసుకు వచ్చిన వ్యక్తి ఇలాంటి వ్యక్తిని మనం సన్మానించడం చాలా ఆనందంగా ఉందని రాబోయే తరం వారు కూడా ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు షేక్ మౌలాలి, జూలకంటి సుబ్బారావు సైదా, వీరంజి, చల్లా శ్రీనివాసరావు, రాము ఆనందరావు రవి మురికిపూడి నాగేశ్వరరావు చెట్టు బుజ్జి. డాక్టర్ శివ నాగేశ్వరరావు సుభాని షేక్ సలీం వెంకటరామయ్య షేక్ బాబు చిన్ని రేల శీను వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు కళ్లున్న కబోది..



**విశాఖపట్నం, డిసెంబర్ 31 (ప్రజా పాలన) :** ఒకేసారి 16 వేల ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు. భీమిలీ నియోజకవర్గంలో మధురవాడలో నవరత్నాలు పేదలందరికి ఇళ్లు కార్యక్రమాన్ని మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత విజయ సాయిరెడ్డి, మంత్రి శ్రీ రంగనాథ్ రాజు, ఎంపీ ఎంవీవీ విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృ ష్ణలు పాల్గొని పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నారు. ఈ సంద ర్భంగా మంత్రి అవంతి మాట్లాడు తూ.. చరిత్రలో ఎన్నడూ లేని విధం గా 31 లక్షల ఇళ్లు ఇస్తున్నామన్నా రు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇళ్లను కాకుండా ఊళ్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. అర్హతే ఆధారంగా సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నారని, పార్టీలకు అతీతంగా ఇళ్లు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కళ్లున్న కబోదని, సీఎం వైఎస్ జగన్‌కు మంచి పేరు వస్తుందని ఇళ్ల పట్టాల్లో అవినీతి జరిగిందంటూ అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఇళ్ల పట్టాల విషయంలో జిల్లాలో ఎక్కడైన అవినీతి జరిగిందని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని, చంద్రబాబు కోర్టులకు వెళ్లి పేదలకు ఇళ్ల పట్టాలు రాకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసిన ఇళ్ల పట్టాలు ఇచ్చి తీరుతామని అవంతి పేర్కొన్నారు.

# వెనుకబడిన వర్గాల వారి ఆత్మగౌరవాన్ని కాపాడేలా మా పాలన



**చిలకలూరిపేట, డిసెంబర్ 31 (ప్రజాపాలన) :** ఆదర్శవంతమైన పరిపాలనతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరి బంధువుగా మారారని, పేదలంతా దేవుడిలా కొలుస్తున్నారని చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని తెలిపారు. యడ్లపాడు మండలం కారుచోల, గుత్తావారిపాలెం, జగ్గాపురం ,జాలాది గ్రామాల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే విడదల రజిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జేసీ దినేష్‌కుమార్ కూడా పాల్గొని పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విడదల రజిని మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎవ్వరికి ఏ కష్టం రాకుండా చూసుకుంటోందని చెప్పారు. అమ్మ ఒడి పథకం అమలు చేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని 43 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు అన్నయ్యగా మారారని చెప్పారు. అరకొటి మంది రైతులకు రైతు భరోసా ఇచ్చి అన్నదాతల ఆత్మ బంధువు అయ్యారని తెలిపారు. 62 లక్షల మంది అవ్వాతాతలకు పింఛన్ ఇచ్చి జగనన్న రాష్ట్రంలోని వృద్ధులందరికీ మనవడయ్యారని చెప్పారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకం ద్వారా కోటి మంది తల్లులకు కొడుకులా అండగా నిలిచారని వెల్లడించారు. విద్యాకానుక, విద్యావసతి, వీద్యా దీవెన పథకాల ద్వారా రాష్ట్రంలోని పేద విద్యార్థులందరికీ మేనమామ అయ్యారని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఈ రోజు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆత్మ బంధువు అని చెప్పారు.

ప్రభుత్వం ఇస్తున్న స్థలాల్లో ప్రతి ఒక్కరూ ఇళ్లు కట్టుకోవాలని ఎమ్మెల్యే విడదల రజిని సూచించారు. అక్క చెల్లెమ్మలకు 25 లక్షల ఇళ్లు కట్టించి వారి పేరుతోనే రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తామని తాము మేనిఫెస్టోలో చెప్పామని, అయితే అంతకంటే ఎక్కువగా 30.75 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలిస్తున్నామని వివరించారు. తొలివిడతలో15.60 లక్షల ఇళ్ల నిర్మాణం మొదలుపెడుతున్నట్లు చెప్పారు. రూ.7వేల కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. మిగిలిన 12.70 లక్షల ఇళ్లు వచ్చే ఏడాది ప్రారంభిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 68,361 ఎకరాలలో చేసిన లేఅవుట్లు, ప్లాట్ల మార్కెట్ విలువ దాదాపు రూ.25,530 కోట్లు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే విడదల రజిని మాట్లాడుతూ గురువారం జాలాదిలో 200, జగ్గాపురం 77, కారుచోల- గుత్తావారిపాలెం కలిపి 126 మంది మొత్తం 403 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు చెప్పారు.

ఆయా స్థలాల కోసం మొత్తం 12.4 ఎకరాల భూమిని సేకరించామని తెలిపారు. జేసీ దినేష్‌కుమార్ మాట్లాడుతూ దేశం మొత్తం మీద ఏడాదిలో 1.2కోట్ల ఇళ్ల నిర్మాణాలు చేపడితే ఒక్క మన రాష్ట్రంలోనే 30 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. ఇంత గొప్ప పరిపాలన ఏపీలో మాత్రమే సాధ్యమవుతోందని చెప్పారు. సబ్‌కలెక్టర్ నపూర్ శ్రీవాన్ మాట్లాడుతూ అర్హులందరికీ ఇళ్లు మంజూరుచేస్తున్నట్లు చెప్పారు. నరసరావుపేట సబ్ డివిజన్ లోనే ఏకంగా 55 వేలకు పైగా ఇళ్ల పట్టాలు మంజూరు అయినట్లు తెలిపారు.కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో మాధురి, చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లెద్దు చిన్న,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా యఘ్నేశ్వరరెడ్డి, ఎడ్లపాడు మండల అధ్యక్షుడు కల్లూరి విజయకుమార్,ఎడ్లపాడు మండల జడ్పీటీసీ అభ్యర్థి ముక్తా వాసు,కారుచోళ గ్రామ పార్టీ నాయకులు పోతురాజు, కరిముల్లా,జాజుల రామారావు,లేళ్ల శేషిరెడ్డి, ధన కోటిరెడ్డి,మానుకొండ విజయభాస్కర్ రెడ్డి,దేవగిరి నారప రెడ్డి, గుత్తవారిపాలెం నాయకులు ఉప్పలపాటి సుబ్బారావు, జాలాది గ్రామ పార్టీ నాయకులు ఘంటా శంకర్,ఘంటా రాము,ఘంటా చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ వీరాస్వామి, జగ్గాపురం గ్రామ పార్టీ నాయకులు వై.యన్.ఆర్. నాయుడు,తెనాలి రామారావు, తెనాలి అంకమ్మరావు, దావల నాగేశ్వరరావు, ప్రసాద్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ప్రజలను టీడీపీ నేతలు మోసం చేశారు'

**విజయవాడ, డిసెంబర్ 31 (ప్రజా పాలన) :** దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపా లన అందిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని తెలిపారు. భారీ ఎత్తున ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ 384 చదరపు స్థలం ఇస్తున్నారని పేర్కొన్నారు. విజయవా డలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 23,24,25 డివిజన్‌కు సంబంధించిన 1024 మందికి ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జోనల్ కమిషనర్ సువైలా, ఎమ్మార్వో జయశ్రీ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సుమైలా మాట్లాడుతూ.. 18,19,20 డివిజన్‌లోని 3280 మందికి ఇళ్ల పట్టాలు ఇస్తున్నామన్నారు. అర్హులైన వారందరికి ఇళ్ల స్థలాలు ఇస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ.. సీఎం జగన్ అధికారంలోకి రాగానే ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు సీఎం జగన్ పెద్దపీట వేశారన్నారు. మహిళలు పేరు మీద ఇళ్ల పట్టాలు ఇస్తున్నామన్నారు. దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి రాష్ట్రంలో 27 వేల జేఎన్ఆర్‌యూఎం ఇల్లులు ఇచ్చారని తెలిపారు. గత పాలనలో టీడీపీ నేతలు ఇళ్ల స్థలాల విషయంలో ప్రజలను మోసం చేశారని మల్లాది విష్ణు విమర్శించారు. లక్షా 80 వేలు ఇళ్ల కట్టడానికి మంజూరు చేశామని, టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలు తాము పట్టించుకోమన్నారు. సీఎం జగన్ రాష్ట్రంలోని పేదవాడి పక్షాన ఉన్నారని, 30 వేల మందికి ఇళ్ల ఇస్తున్నామని తెలిపారు. సీఎం జగన్ ఊళ్లు నిర్మిస్తున్నారు. నగరాన్ని విస్తరిస్తున్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో 30 వేల ఇల్లు ఇస్తున్నాం. టీడీపీ నేతలు ప్రజలను మోసం చేశారు. జన్మ భూమి కమిటీలు పెట్టి ప్రజలను తప్పుదోవలో నడిపించారు. సెంట్రల్ నియోజకవర్గంలో 24.602 పెన్షన్లు ఇస్తున్నాం. 525 మందికి రేపు ఉదయం నుం,ఇ కొత్త పెన్షన్లను ఇస్తున్నాం. రాష్ట్రంలో టీడీపీని ప్రజలు తిరస్కరించిన బుద్ధి రాలేదు. టీడీపీ నేతలు జూమ్ మీటింగ్స్‌కే పరిమితం. సీఎం జగన్ రాష్ట్రంలోని విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న నీచ రాజకీయాల ప్రజలు చూస్తున్నారు. ఈ ప్రభుత్వం ప్రజల వద్దకు వచ్చింది. అంబేద్కర్ కాలనీలోని 177 ఇళ్ల పట్టాలు రెగ్యులర్ చేస్తున్నాం. టీడీపీ నేతలు టిడ్కో ఇళ్ల విషయంలో12.000 వేల మంది దగ్గర నుండి 25.000 50.000 వేలు వసూలు చేశారు. టీడీపీ నేతలు టిడ్కో ఇళ్ల విషయంలో ప్రజలను మోసం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి విషయంలో సీఎం జగన్ ముందు అడుగులో ఉన్నారు'. అని తెలిపారు

# కోటి మందికి 21 వేల కోట్ల అప్పులు

**కర్నూలు, డిసెంబర్ 31, (ప్రజాపాలన) :** యాప్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో రుణాలు ఇచ్చి వినియోగదారులను ఘోరంగా వేధింపులకు గురి చేస్తున్న వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారంలో చైనా దేశస్థుడు లాంబోతో పాటు కర్నూలుకు చెందిన నాగరాజును హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఢిల్లీ విమానాశ్రయంలో వీరిద్దరినీ అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో దిమ్మ తిరిగే నిజాలు వెలుగులోకి వచ్చాయి. యాప్‌ల ద్వారా లాంబో 1.4 కోట్ల మందికి రూ. 21 వేల కోట్ల రుణాలు ఇచ్చినట్లు ప్రాథమికంగా తేల్చారు. దీనికి సంబంధించి బిట్‌కాయిన్ల రూపంలో నగదు విదేశాలకు బదిలీ అయినట్లు పోలీసులు గుర్తించారు. లాంబోకు చెందిన కంపెనీ కాల్ సెంటర్లలో కర్నూలుకు చెందిన నాగరాజుది కీలకపాత్రగా పోలీసులకు తెలిసింది. రుణ యాప్‌ల ద్వారా గత ఆరు నెలల్లో భారీగా లావాదేవీలు జరిగినట్లుగా గుర్తించారు. ఢిల్లీ కేంద్రంగా లాంబో యాప్‌ల కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. అయితే ఢిల్లీ నుంచి చైనాలోని షాంఘై వెళ్లే విమానం ఎక్కే క్రమంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ బి.రమేశ్ అతడిని పట్టుకున్నారు. లాంబో, నాగరాజులను హైదరాబాద్ తీసుకొచ్చి రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ నెల 22వ తేదీన గుర్గావ్‌లోని రెండు కాల్‌సెంటర్లలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ సమాచారం తెలుసుకున్న లాంబో.. ఢిల్లీ, నోయిడాలో కొనసాగుతున్న నాలుగు కాల్ సెంటర్లను వెంటనే మూసివేయించాడు. తర్వాత తన అనుచరుడు నాగరాజుతో కలిసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. లాంబోను పట్టుకుంటే ఈ లోన్ యాప్ రాకెట్‌కు సంబంధించి విలువైన సమాచారం తెలుస్తుందని భావించిన పోలీసు ఉన్నతాధికారులు అతడి కదలికలపై పూర్తి నిఘా ఉంచారు. ఇందులో భాగంగా ఢిల్లీలో అరెస్టయిన రమణ్‌దీప్ సింగ్, చైనా కంపెనీ డైరెక్టర్ ప్రభాకర్ ధంగ్వాల్‌ను విచారించి లాంబో అలవాట్లు, వ్యవహారశైలి తెలుసుకున్నారు. ఈ క్రమంలో కచ్చితమైన సమాచారంతో మంగళవారం రాత్రి నుంచి ఇన్‌స్పెక్టర్ రమేష్ బృందం ఢిల్లీ విమానాశ్రయంలోనే ఉండి ఈ తెల్లవారుజామున లాంబో, నాగరాజును అరెస్ట్ చేసింది. లోన్ యాప్ పేరుతో అప్పులు ఇచ్చి ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చేస్తున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో లోన్ యాప్ అరాచకాలకు చాలా మంది బలైపోయారు. దాదాపు పది మంది వీరి ఉన్మాద చర్యలకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఇచ్చిన రుణం వసూలు కోసం బండ బూతులు తిడుతూ, సదరు వ్యక్తుల ఫోన్‌లోని కాంటాక్ట్‌కు సదరు వ్యక్తి మోసగాడు అని పంపుతూ తీవ్రంగా వేధింపులకు దిగుతున్నారు. మొత్తానికి హైదరాబాద్ పోలీసుల సరైన చర్యలతో వీరి ఆగడాలకు అడ్డుకట్టపడింది.

# టిక్‌టాక్‌పై కేసు పెట్టిన 12 ఏళ్ల బాలిక!

లండన్: టిక్‌టాక్ మాతృసంస్థ బైట్ డ్యాన్స్‌కు 2020 సంవత్సరం చేదు జ్ఞాపకాలనే మిగిల్చింది. చైనాపై జరగిని డిజిటల్ స్ట్రైక్స్‌లో భాగంగా భారత్ టిక్‌టాక్ నిషేధించింది. ఇక అమెరికాలోనూ ఇంచుమించు ఇదే పరిస్థితిని ఎదుర్కొంది. అక్కడ నిషేధం నుంచి తప్పించుకున్నప్పటికీ బైట్‌డ్యాన్స్‌కు చావు తప్పి కన్ను లొట్ట పోయినంత పనైంది. అయితే..కొత్త ఏడాదిలోనూ ఈ చైనా సంస్థకు చిక్కులు తప్పేలా కనిపించట్లేదు. తాజాగా ఓ పన్నెండేళ్ల చిన్నారి బ్రిటన్‌లో టిక్‌టాక్‌పై కేసు వేసేంది. తన వివరాలు గోప్యంగా ఉంచుతూ కేసు ఫైల్ చేసేందుకు ఆ చిన్నారికి స్థానిక కోర్టు అనుమతించింది. వ్యక్తిగత గోప్యత విషయంలో ఐరోపా సమాఖ్య నిబంధనలను టిక్‌టాక్ ఉల్లంఘించిందనేది ఆ బాలిక ప్రధాన ఆరోపణ. ఈ చర్యకారణంగా తన వ్యక్తిగత వివరాలకు బహిర్గతమయ్యాయని బాలిక ఆరోపిస్తోంది. ఈ వాదనతో ఏకీభవించిన కోర్టు..విచారణకు ఆదేశించంది. టిక్‌టాక్ కస్టమర్లలో పిల్లలు కూడా ఉన్న నేపథ్యంలో వారి హక్కుల కోసం ఈ దర్యాప్తు అవసరమని కోర్టు వ్యాఖ్యానించింది.

# మళ్లీ ఫ్యాక్షన్ హత్యలు

**కర్నూలు, డిసెంబర్ 31 (ప్రజాపాలన) :** కర్నూలు జిల్లాలో ఫ్యాక్షన్ భూతం మళ్లీ బుసలుకొట్టింది. సీపీఐ నాయకుడు రాంభూపాల్ రెడ్డిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేత అమర్నాథ్ రెడ్డి హత్యాయత్నం చేశారు. అచ్చం సినీ ఫక్కీలో రాంభూపాల్ రెడ్డిని జీపుతో ఢీకొట్టి, రాళ్లతో కొట్టి, కత్తులతో వెంటాడారు. అయితే, ఈ దాడిలో సీపీఐ నేత రాంభూపాల్ రెడ్డి తృటిలో తప్పించుకున్నాడు. అనంతరం బాధితుడిని ఆస్పత్రికి తరలించారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం కడమకుంట్ల గ్రామంలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. కర్నూలు జిల్లా కడమకుంట్ల గ్రామంలో దశాబ్దాల కాలంగా రెండు కుటుంబాల మధ్య ఫ్యాక్షన్ గొడవ ఉంది. గత కొంతకాలంగా ప్రశాంతగా ఉన్న గ్రామంలో, బుధవారం హత్యాయత్నం చేసింది. కడమకుంట్లలో లక్ష్మీకాంతరెడ్డి, హన్మిరెడ్డి కుటుంబాల మధ్య చాలా కాలంగా ఫ్యాక్షన్ గొడవలు ఉన్నాయి. 1998లో సీపీఐ నేత లక్ష్మీకాంతరెడ్డి, విశ్వనాథ శర్మను కొందరు హత్య చేశారు. అందుకు ప్రతీకారంగా హన్మిరెడ్డిని 2011లో హత్య చేశారు. అయితే ప్రస్తుతం హన్మిరెడ్డి కుమారుడు అమర్ నాథ్ రెడ్డి ఈ హత్యాయత్నం చేశారని రాంభూపాల్ రెడ్డి చెబుతున్నారు. పత్తికొండ సమీపంలో టీ దుకాణం వద్ద రాంభూపాల్ రెడ్డి టీ తాగుతున్న సమయంలో అప్పటికే వేసుకున్న ప్లాన్ ప్రకారం.. అమర్నాథ్ రెడ్డి మరికొందరు జీపులో అక్కడకు వచ్చి రాంభూపాల్ రెడ్డిని జీపుతో ఢీకొట్టారు. దీంతో రాంభూపాల్ రెడ్డి అక్కడ పడిపోయారు. వెంటనే రాంభూపాల్ రెడ్డి మీద అమర్నాథ్ రెడ్డి వర్గం రాళ్లతో దాడి చేసింది. తర్వాత అమర్నాథ్ రెడ్డి రివాల్వర్‌తో కాల్చారని చెబుతున్నారు. ఆ సమయంలో



స్థానికంగా పనిచేసుకుంటున్న వారు వెంటనే పరిగెత్తుకొచ్చి రాంభూపాల్ రెడ్డిని కాపాడారు. అయితే, అప్ప టికే రాంభూపాల్ రెడ్డికి తీవ్ర గాయా లు అయ్యాయి. కాలు నుజ్జునుజ్జ యింది. తీవ్ర గాయాలపాలైన బాధి తుడిని పత్తికొండ ఆస్పత్రికి తరలిం చారు. సీపీఐ నేత మీద దాడి జరిగిందని తెలిసిన వెంటనే ఆయ న అనుచరులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పత్తికొండ ఆస్పత్రికి తరలివచ్చారు. అదే సమయంలో కడమకుంట్లలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే అమర్నాథ్ రెడ్డి, ఆయన అనుచరులు జీపులో పరారయ్యారు. పోలీసులు ఆయన కోసం గాలిస్తున్నారు. అమర్నాథ్ రెడ్డి తండ్రి హన్మిరెడ్డి కాంగ్రెస్‌లో ఉండేవారు. 2011లో ఆయన హత్యకు గురయ్యారు. అందుకు ప్రతీకారంగానే ఈ హత్యాయత్నం చేసినట్లు చెబుతున్నారు.

**కడప జిల్లాలో టీడీపీ నేత హత్య**

కడప జిల్లా జిల్లా ప్రొద్దుటూరులో డిసెంబర్ 29న టీడీపీ నేత నందం సుబ్బయ్యను గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. పేదలకు ఇళ్ల స్థలాల కింద ఎంపిక చేసిన ప్లాట్లలోనే సుబ్బయ్యను కత్తులతో నరికి చంపారు. ప్రస్తుతం నందం సుబ్బయ్య టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా ఉన్నారు. రాజకీయ కక్షలతోనే ప్రత్యర్థులు సుబ్బయ్యను హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ దారుణ హత్య ఉదంతం మరువకముందే కర్నూలులో మరో హత్యాయత్నం కలకలం రేపు తోంది.

# మిషన్ 200 కోసం దీదీ అడుగులు




**బెంగాల్, డిసెంబర్ 31, (ప్రజాపాలన) :** పశ్చిమ బెంగాల్ లో హ్యాట్రిక్ విజయం సాధించాలని మమత బెనర్జీ ఆరాటపడుతున్నారు. దూసుకు వస్తున్న బీజేపీని నిలువరించేందుకు మమత బెనర్జీ అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే ప్రజలను మచ్చిక చేసుకునే పనిలో మమత పడిపోయారు. ఈసారి మిషన్ 200గా మమత బెనర్జీ ముందుకు వెళుతున్నారు. ఇప్పటికే అనధికారికంగా ప్రకటించిన అభ్యర్థులు ప్రచారం చేసుకోవాలలని మమత గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో 294 అసెంబ్లీ స్థానాలున్నాయి. అందులో 200 స్థానాలను దక్కించుకోవాలన్న లక్ష్యంతో మమత బెనర్జీ ప్రణాళికను రూపొందించుకున్నారు. పట్టున్న ప్రాంతాల్లో మాత్రమే కాకుండా కాంగ్రెస్, వామపక్షాలు బలంగా ఉన్న నియోజకవర్గాలపై మమత బెనర్జీ కన్నేశారు. వారు గెలిచినా అధికారంలోకి రారని, తమను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్న నినాదంతో మమత బెనర్జీ ముందుకు వెళుతున్నారు. ఇటీవల పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన నేతల విషయంలోకూడా మమత బెనర్జీ సీరియస్ గానే ఉన్నారు. ఆ నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థుల కోసం మమత బెనర్జీ అన్వేషిస్తున్నారు. ప్రశాంత్ కిషోర్ టీం చేత ఆ నియోజకవర్గాల్లో మరోసారి సర్వే చేయించాలని మమత నిర్ణయించారు. సరైన అభ్యర్థి కోసమే మమత బెనర్జీ మరోసారి సర్వే నిర్వహించాలని ప్రశాంత్ కిషోర్ టీంను కోరినట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రజలను మచ్చిక చేసుకోవడం కోసం మమత బెనర్జీ వరాల జల్లును కురిపిస్తున్నారు. పన్నెండవ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్యాబ్ లు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థుల ఖాతాలో పదివేలు జమ చేయాలని నిర్ణయించారు. 9.5 లక్షల మంది విద్యార్థులు ఈ పథకం కింద లబ్ది పొందుతున్నారు. ఇక ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కూడా మమత బెనర్జీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశఆరు. మొత్తం 16,500 పోస్టులను భర్తీ చేయనున్నట్లు మమత సర్కార్ ప్రకటించింది. జనవరి నెలలోనే వీటిని భర్తీ చేస్తామని పేర్కొంది. పోలీస్ శాఖలో 9 వేల కానిస్టేబుల్ పోస్టులు, వెయ్యి వరకూ ఎస్ఐ పోస్టులు భర్తీ చేయనున్నారు. తెలుగు ఓటర్లను ఆకట్టుకునేందుకు మమత బెనర్జీ తెలుగును అధికార భాషగా ప్రకటించారు. మొత్తం మీద మమత బెనర్జీ నోటిఫి కేషన్‌కు ముందే ఓటర్లను ఆకట్టుకు నేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.

# మరో మలుపు తిరుగుతున్న లచ్చన్న విగ్రహం

**శ్రీకాకుళం, డిసెంబర్ 31, (ప్రజాపాలన) :** సిక్కోలు జిల్లా పలాసలో భూ ఆక్రమణలు తొలగించాల్సి వస్తే గౌతు లచ్చన్న విగ్రహం నుంచే మొదలు పెట్టాల్సి వస్తుందని మంత్రి సీదిరి అప్పలరాజు చేసిన వ్యాఖ్యలపై పదిరోజులుగా పలాసలో ఓ రేంజ్‌లో రాజకీయ రచ్చ నడుస్తోంది. పలాసలో భూ కబ్జాలపై మొదలైన చర్చ.. విగ్రహంపైకి మళ్లి.. తీవ్ర దుమారాన్ని రేపింది. ఎవరికి వారు సై అంటే సై అనుకున్నారు. సీన్ కట్ చేస్తే.. వన్ ఫైన్ మార్నింగ్.. ఎలాంటి వివాదం లేదని ప్రకటించారు మంత్రి అప్పలరాజు. అసలు కంటే కొసరు ఎక్కువైందంటూ ఈ వివాదం కొత్త మలుపు తిరిగుతుంది. జిల్లాలో ఆర్థిక రాజధానిగా పిలుచుకునే పలాసలో భూ ఆక్రమణలపై వైసీపీ, టీడీపీ మధ్య మొదలైన యుద్ధం మలుపులు మీద మలుపులు తీసుకుంటోంది. మంత్రి అప్పలరాజు కనుసన్నల్లోనే భూ కబ్జాలు జరుగుతున్నాయని టీడీపీ ఎంపీ రామ్మోహన్‌నాయుడు ఆరోపించడంతో సెగ రాజుకుంది. కొద్దిరోజులు మంత్రి వర్సెస్ ఎంపీ అన్నట్లు మాటల తూటాలు పేలాయి. ఆ సందర్భంగా గౌతు లచ్చన్న విగ్రహం ప్రస్తావన రావడంతో సమస్య మరింత ముదిరింది. ఈ వివాదంలోకి గౌతు లచ్చన్న వారసులు, శ్రీశయన, గౌడ సంఘాలు ఎంట్రీ ఇచ్చాయి. మంత్రి కామెంట్స్‌కు నిరసనగా లచ్చన్న వారసుడు శివాజీ, మనవరాలు శిరీషలు తమ ఆత్మగౌరవం దెబ్బతిందని ఆందోళనకు దిగారు. మంత్రికి వ్యతిరేకంగా భారీ నిరసనకు పిలుపివ్వడంతో 24 గంటలపాటు పలాస అట్టుడికింది. ఛలో పలాసకు వెళ్లకుండా ఎక్కడికక్కడ టీడీపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. ఇదే సమయంలో తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఎదురుదాడికి దిగారు మంత్రి అప్పలరాజు. లచ్చన్న విగ్రహానికి కులాన్ని ఆపాదిస్తున్నారని ఆయన మండిపడ్డారు. పలాస కేంద్రంగా రాజకీయం రసవత్తరంగా సాగుతున్న వేళ కొందరు శ్రీశయన, గౌడ సంఘాల ప్రతినిధులు మంత్రిని కలిశారన్న సమాచారం కొత్త చర్చకు దారితీసింది. రాజకీయాల్లోకి తమను లాగొద్దని.. గౌతు లచ్చన్న విగ్రహం ప్రతిష్టకు భంగం కలిగించొద్దని మంత్రికి విజ్ఞప్తి చేశారట ఆ సంఘాల ప్రతినిధులు. దానికంటే ముందు వివాదాస్పదంగా మారిన గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలించడం చకచకా సాగిపోయింది. ఆ తర్వాత లచ్చన్న విగ్రహంపై ఎలాంటి రాజకీయాలు మాట్లాడదలచుకోలేదని.. విమర్శలు చేయబోనని.. సదరు స్థలాన్ని క్రమబద్ధీకరిస్తామని ప్రెస్‌మీట్ పెట్టి చెప్పారు మంత్రి అప్పలరాజు. మంత్రి ప్రకటన వరకు బాగానే ఉన్నా.. అసలు రచ్చ మళ్లీ మొదటికొచ్చిందట. లచ్చన్న వారసులకు తెలియకుండా కొత్త సంఘాలు ఎక్కడ నుంచి వచ్చాయని శివాజీ, శిరీషలు మండిపడుతున్నారట.

# రజనీపై కమలం ప్రభావం



చెన్నై, డిసెంబర్ 31, (ప్రజాపాలన) : ఈ రైలు జీవితకాలం లేటు? రజనీకాంత్ రాజకీయ అరంగేట్రం దాదాపు ఆగిపోయినట్లే. వయసు, అవకాశాలు, అవసరాలను దృష్టిలో పెట్టుకుంటే ఫుల్ స్టాప్ పెట్టేసినట్లే. ఇకపై తలైవా రాజకీయం పేరిట వచ్చే వార్తలు సంచలనమూ కాదు. చర్చనీయమూ కాదు. ఎందుకంటే వాటికి కాలం చెల్లింది. ప్రజల కోసం తెగువ చూపలేని హీరోగా రజనీ కాంత్ కి ఇప్పటికే ముద్ర పడిపోయింది. అతను అన్నిటికీ తెగించే నాయకుడు కాదు, ఓన్లీ సినిమా హీరో అంతే. అందరిలాగే అనారోగ్యం సహా అన్ని లెక్కలు సరిచూసుకునే మామూలు మనిషి. దక్షిణాది సూపర్ స్టార్.. భారతదేశవ్యాప్తంగా కూడా క్రేజ్ ఉన్న నటుడు రజనీ కాంత్ రాజకీయ రంగ ప్రవేశం దాదాపు అటకెక్కేసినట్లే. పార్టీ ఊపిరి పోసుకోకముందే దానికి ఆయువు తీసేశారు. ఈనెలాఖరున పార్టీ ప్రకటన, విధివిధానాలు ఉండబోతున్నాయన్న సంచలనం చల్లారిపోయింది. అబ్బే ఇప్పుడు కాదంటూ స్వయంగా అగ్రనటుడే ప్రకటించేశారు. ఇక శషభిషలు లేవు. సందేహాలు లేవు. పార్టీ వాయిదాకు చూపిన తాజా సాకు అనారోగ్యం. కరోనా విజృంభణ. 1996 నుంచి తమిళరాజకీయాల్లోకి రజనీ కాంత్ వచ్చేస్తున్నట్లుగా పెద్ద ప్రచారమే సాగింది. రెండున్నర దశాబ్దాల తర్వాత కూడా నిర్ణయం తీసుకోలేకపోయారు ఈ సూపర్ స్టార్. ఒక తరం ముగిసిపోయింది. కొత్తవారి ప్రవేశానికి ప్రస్తుతమున్నంతటి సానుకూల పరిస్థితులు గతంలో ఎన్నడూ తమిళనాడు రాజకీయాల్లో లేవు. కరుణానిధి, జయలలితల మరణం తర్వాత మార్పు కోసం ఆ రాష్ట్రం ఎదురుచూస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆకర్షణ కలిగిన నాయకుడొస్తే బాగుండునని సామాన్యుడు సైతం కోరుకుంటున్నాడు. ఈసారి రజనీ కాంత్ తప్పించుకోలేడని అందరూ భావించారు. కానీ అనారోగ్యమనే దేవుడు ఈ పెను ఉపద్రవం నుంచి ఆయనను తప్పించేశాడు. అనిశ్చితంగా , భీరువుగా ఇప్పటికే అపప్రధ మూటగట్టుకున్న రజనీ కాంత్ తన ఆలోచనలను మూటగట్టేశారు. మొదట్నుంచీ రజనీకాంత్ కు రాజకీయాలపై స్పష్టత లేదు. ఏదో ఆవేశంలో ప్రకటనలు చేయడం, తన అభిమానుల్లో ఆశలు రేకెత్తించడం సాగిస్తూ వచ్చారు. అప్పుడప్పుడూ తానున్నానంటూ ఏదో ఒక పార్టీకి వ్యతిరేకంగానో, మద్దతుగానో పరోక్షంగా సంకేతాలు పంపుతూ వచ్చేవారు. కరుణానిధి, జయలలిత రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న దశలో తాను కూడా బరిలోకి దిగితే పరాభవం తప్పదేమోననే సందేహాలు రజనీకాంత్ ను వెన్నాడాయి. పాలిటిక్స్ అన్న తర్వాత విజయాలు, వైఫల్యాలను తట్టుకోగల సామర్థ్యం ఉండాలి. జయలలిత,కరుణానిధి, ఎన్టీయార్ వంటి నాయకులు రాజకీయాల్లో పరాజయాలను ఎదుర్కొన్నవారే. కానీ రజనీకాంత్ కు ఆ స్థాయి మానసిక స్థైర్యం లేదనేది తమిళనాట వినవస్తున్న వాదన. శివాజీ గణేశన్, విజయకాంత్ వంటి అగ్రనటులు సైతం తమిళ రాజకీయాల్లో నిలదొక్కుకోలేకపోయారు. తాజాగా కమలహాసన్ కూడా అదే బాటలో ఉన్నారు. మళ్లీ సినీ శకానికి రాజకీయ రంగంలో ప్రాముఖ్యం పెంచాలంటే రజనీ కాంత్ రావాలని కోరుకునే వారి సంఖ్య గడచిన మూడేళ్లుగా పెరుగుతూ వస్తోంది. ఏడాది కాలంగా ఈప్రచారం , డిమాండ్లు మరింత విస్తృతమయ్యాయి. సినిమాల్లో డైలాగులు చెప్పినంత సులభం కాదు, రాజకీయాలు. మానసిక ధృఢత్వమూ చాలా ముఖ్యం. ఆటుపోట్లను తట్టుకోగలగాలి. సున్నిత మనస్కుడిగా కనిపించే రజనీకాంత్ ఈరంగానికి సరిపోడనే భావన ఉంది. అయితే దానిని నేరుగా ఒప్పుకోవడానికి రజనీ కాంత్ కు , ఆయన అభిమానులకు మనస్సు ఒప్పదు. అందుకే రెండున్నర దశాబ్దాలుగా ఏదో రకంగా నిర్ణయాన్ని వాయిదా వేస్తున్నారుసినిమా రంగం నుంచి రాజకీయాల్లో ప్రవేశించి తమ వల్ల కాదంటూ చేతులెత్తేసిన నాయకులున్నారు. ఉత్తరాదిని ఊపేస్తున్న సమయంలో రాజీవ్ గాంధీ చొరవతో అమితాబ్ రాజకీయాల్లో వచ్చారు. అయిదేళ్లలోనే చాపచుట్టేసి మళ్లీ సినిమాలు చేసుకోవడం మొదలుపెట్టారు. తెలుగునాట మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యానికి శ్రీకారం చుట్టి రెండేళ్లలోనే బోర్డు తిప్పేశారు. రాజకీయమంటే తెర మీద నటన కాదు. పోరాటం. ప్రత్యర్థులతో ఒకవైపు , ప్రజాసమస్యలపై మరోవైపు సమరం సాగించగల ఓపిక, సంయమనం, నైపుణ్యం ఉండాలి. అది కొరవడటంతోనే ఈ పెద్ద నాయకులు రాజకీయ తెర వెనుకకు వెళ్లిపోయారు. తెలుగులో మరికొందరు నాయకులు, నాయికలు కూడా రాజకీయాల్లో ప్రయత్నం చేశారు. కృష్ణ, కృష్ణంరాజు, జమున, జయసుధ, జయప్రద వంటివారు ఈకోవలో ఉన్నారు. పాలిటిక్స్ ను మలుపు తిప్పేంతటి విజయాలేవీ వీరి ఖాతాల్లో నమోదు కాలేదు. తాజాగా రోజా సీరియస్ రాజకీయాల్లో కొనసాగుతున్నారు. కానీ వీరెవరూ చిరంజీవి, రజనీకాంత్ , అమితాబ్ స్థాయుల్లో ప్రభావితం చేయగల నేతలు కారు. మొత్తం పరిస్థితిని మదింపు చేసుకున్న తర్వాతనే రజనీ కాంత్ తనకెందుకు వచ్చిన రాజకీయాలనుకుంటూ సన్యాసం తీసుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. వచ్చే ఏడాది తమిళనాడులో శాసనసభ ఎన్నికలు రానున్నాయి. ఇప్పటికే రజనీకాంత్ డెబ్బై ఏళ్ల వయసుకు చేరువలో ఉన్నారు. సినిమా రంగంలో సైతం ప్రస్తుతం ఆయన నంబర్ వన్ కాదు. కొత్త రక్తం వచ్చేసింది. క్రమేపీ తెరమరుగయ్యే దశకు చేరుకున్నారు. తనను ఇంతగా ఆదరించిన ప్రజల రుణం తీర్చుకోవాలంటే స్వచ్ఛమైన రాజకీయాలను రుచి చూపించాలంటే రజనీ కాంత్ కి ఇది చివరి చాన్సు. మార్పు తెస్తాం. మార్పు వస్తోంది. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు? అంటూ కొంతకాలంగా తమిళనాట సూపర్ స్టార్ అభిమానులు హడావిడి చేస్తున్నారు. రజనీకాంత్ ప్రకటనతో వారి నోళ్లు మూతపడిపోయాయి. ఇప్పటి ఎన్నికలు మిస్ అయితే ఇక శాశ్వతంగా రజనీకాంత్ కు తలుపులు మూసుకుపోయినట్లే. రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో ఈ సూపర్ స్టార్ తప్పించుకుంటున్నాడు. పార్టీ ప్రకటన చేయండి. మేము చూసుకుంటాం అంటూ అభిమానులు చేసిన సూచనలను సైతం తిరస్కరిస్తున్నారు. ప్రచారం చేయడానికి తనకు కుదరదు కాబట్టి పార్టీ పెట్టడం లేదంటూ డొంక తిరుగుడు సమాధానంతో అనారోగ్యం ముసుగులో దాక్కుంటున్నారని కొందరు విమర్శిస్తున్నారు. బీజేపీ తమిళనాడును పరోక్షంగా శాసిస్తోంది. డీఎంకే, ఏఐడీఎంకె ల్లో అవినీతి తారస్థాయికి చేరింది. ప్రజలకు ప్రత్యామ్నాయం కనిపించడం లేదు. దక్షిణాదిలో తమిళనాడు పెద్ద రాష్ట్రం. ఉత్తరాది ప్రాధాన్యం ఉన్న జాతీయ పార్టీల మెడలు వంచే నాయకత్వం ప్రస్తుతం దక్షిణభారతంలో ఎక్కడా కనిపించడం లేదు. రజనీ కాంత్ వంటి ప్రజాదరణ కలిగిన నాయకుడు రాజకీయాల్లో ఉంటే జాతీయ నాయకత్వం ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటుంది. అందుకోసమైనా రజనీ కాంత్ రాజకీయాల్లోకి రావాలని చాలా మంది కోరుకున్నారు. ఆశలు అడియాసలయ్యాయి. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అంటూ తలైవా ఫ్యాన్స్ లేవనెత్తిన నినాదం ఒక ప్రశ్నగా వారివైపు ఉరుమురిమి చూస్తోంది.

# విజృంభిస్తున్న జ్వరాలు



**విజయనగరం, డిసెంబర్ 31, (ప్రజాపాలన) :** కొద్దిరోజులుగా వాతావరణంలో మార్పులు రావడం తో ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో జ్వరాలు విజృంభిస్తున్నాయి. వైద్యారోగ్య శాఖ అధికారులు సకాలంలో నివారణ చర్యలు చేప ట్టకపోవ డంతో రోగులు వైద్యులను ఆశ్రయించాల్సి వస్తోంది. మం డలం లో దిబ్బగుడ్డివలస ఎస్సీ కాలనీలో సుమారు 10 మందికి వరకు జ్వరా లతో మంచంపట్టారు. కాలనీకి చెం దిన పి నరసమ్మ, తోట పారయ్య, తోట పోలీసు, స్వర్ణలత, జయలక్ష్మి, లక్ష్మి, బూరాడ పాపమ్మ తదితరులు మూడురోజులుగా జ్వరంతో బాధప డుతున్నారు. వీరిలో కొందరు సీత య్యపేట నుంచి వచ్చే ఆర్ఎంపీ వైద్యుడి వద్ద వైద్య చేయిం చుకుంటు న్నారు. మరి కొందరు బొబ్బిలిలోని ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో హెల్త్ సబ్‌సెంటర్ ఉ న్నప్పటికీ ఏ ఎన్ఎం అందుబాటు లో ఉండడంలే దని స్థానికులు ఆరోపిస్తున్నారు. హెల్త్ సబ్‌సెంటర్ సిబ్బంది ఓఆర్ ఎస్, ఇచ్చి చేతులు దులుపుకున్నా రని రోగులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో పారిశు ద్ధ్యం లోపించడం వల్లే జ్వరా లు ప్రబలుతున్నాయని స్థానికులు అంటున్నారు. తక్షణం ఉన్నతాధికా రులు స్పందించి వ్యాధు ల నివరణ కు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మం డలం లోని కైలాం గ్రామంలో పలువు రు జ్వరాలతో మంచం పట్టారు. గ్రామం లో పారిశుద్ధ్యం లోపించడ వే జ్వరాలకు కారణమని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటిలో జ్వర పీడితులు ఉన్నారని చెబుతున్నారు. కొందరు మండలం లోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రు ల్లో చికిత్స పొందుతుండగా మరి కొందరు గజపతినగరం, విజయన గరం వెళ్లి వైద్యం చేయించుకుంటు న్నారు. ఇటీవల సంభవించిన పెథాయ్ తుఫాన్ వల్ల వాతావరణం మారడం కూడా వ్యాధులు ప్రబలు తున్నాయని పలువురు అంటున్నా రు. ప్రస్తుతం గ్రామంలో బోని కురమమ్మ, కొరిపిల్లి రామానందం, గండి చిన్నంనాయుడు, చప్ప సన్యా సమ్మ, గండి గంగమ్మ, అప్పల కొండ, గండి ఎర్రయ్య, నారాయణ మ్మ, కామేష్, యశ్వంత్ కుమార్, కొరిపిల్లి రోహిత్‌నాయుడు తదితరు లు జ్వరాలతో బాధపడుతున్నారు. అయినప్పటికీ వైద్యాధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో పారిశు ద్ధ్య పనులు కూడా చేపట్టడంలేదని విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అన్నీ...తానై.. నాదెండ్ల

**గుంటూరు, డిసెంబర్ 31, (ప్రజా పాలన) :** దేశంలోనే వెన్నుపోటు రాజకీయాలకు తెలుగు రాష్ట్రాలు పెట్టింది పేరు అంటారు. మిగిలిన చోట ఈ రేంజిలో నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసిన ఘటనలు లేవు. అక్కడా పదవీ వ్యామోహాలు ఉన్నాయి. కుర్చీలాటలూ ఉ న్నాయి. కానీ ఇంత దారుణమైన రాజకీయాలు మాత్రం లేవనే అంటారు. నాదెండ్ల భాస్కర రావు 1984లో ఎన్టీయార్ ముఖ్యమంత్రి కుర్చీ లాక్కుని నెలరాజుగా మిగిలితే అప్పటికి అది ఘాతుకం అనుకున్నారు. పదకొండేళ్ళ తరువాత సొంత అల్లుడు చంద్రబాబు పార్టీనీ, ప్రభుత్వాన్ని కూడా లాగేసుకుంటే ఎప్పటికీ అది చరిత్రలో నిలిచిపోయే దారుణమని చెప్పుకుంటున్నారు. ఇక పవన్ కళ్యాణ్ కి నాదెండ్ల కుటుంబంతోనూ సాన్నిహిత్యం ఉ ంది. అలాగే చంద్రబాబుతోనూ ఒకప్పటి దోస్తీ ఉంది. ఎన్టీయార్ తో పోలిస్తే పవన్ కొంత రాజకీ యంగా రాటుదేలినవాడేనని చెప్పుకోవాలి కానీ ఇది రాజకీ యం, విషం కంటే ప్రమాదకరం



కాబట్టి ఎంతటి నాయకులకైనా కూడా వెన్నుపోట్లు తప్పవని చరిత్ర నిరూపించింది. అందుకే ఇపుడు నాదెండ్ల కుమారుడు మాజీ స్పీకర్ మనోహర్ కో పైలెట్ గా ఉన్న మరో ఫిల్మ్ స్టార్ పార్టీ జనసేనను కూడా నాటి ఎన్టీయార్ తెలుగుదేశంతో సరి పోలుస్తున్నా రు. జనసేనలో వన్ టూ టెన్ పవన్ మాత్రమేనని అభిమానులు అనుకుంటారు. కానీ పవన్ మాత్రం తనకు అన్ని రకాలుగా తోడూ నీడగా నాదెండ్ల మనోహర్ ని పక్కన పెట్టుకున్నారు. ఆయన తోనే ఢిల్లీ వెళ్లినా విజయవాడలో గుడికి వెళ్లినా, లేక మరో పరామ ర్శకు వెళ్ళినా మీటింగులకు వెళ్ళి నా వెంట ఉ ండే ఏకైక నాయకుడు నాదెండ్ల మనోహర్ మాత్రమే. అం తలా నాదెండ్లను నమ్మేసిన పవన్ పార్టీ మొత్తాన్ని ఆయనకు అప్పగిం చారని అంటున్నారు. పవన్ ఇపుడు క్షణం తీరిక లేని విధంగా సినిమాలను ఒప్పుకున్నారు. వాటిని 2022 నాటికి పూర్తి చేయాలని కూడా ఆయన కంక ణం కట్టుకున్నారు. దాంతో నాదెం డ్లనే జనంలోకి పంపుతున్నారు. నిజానికి నాడు నాదెండ్ల భాస్కర రావు కూడా ఎన్టీయార్ కి వెన్ను పోటు పొడవాలనుకోలేదు. పార్టీ లోని వారే ఆయన్ని అలా ప్రోత్స హించారని చెబుతారు. ఎంతైనా పదవీ రాజకీయాలు ఇవి. ఎటు వంటి వారికైనా కన్ను కొట్టడంలో తప్పు కూడా లేదు. నాదెండ్ల మనో హర్ పవన్ కంటే రాజకీయంగా సీనియర్. అనుభవం ఉన్నవాడు. పైగా చంద్రబాబు సామాజికవర్గా నికి చెందిన వాడు. బీజేపీ పెద్దల తో టచ్ లో ఉన్న వాడు. ఆయన ఇపుడు పవన్ లేకుండా టూర్లు చేస్తున్నారు. జనసైనికులతో మీటింగులు పెడుతున్నారు. ఏపీలో జనసేనకు బలం ఉంది. సరైన రాజకీయం చేసి గాడిలో పెడితే మూడవ శక్తిగా ఎదగడం ఖాయం. ఇపుడు పవన్ పక్కనే ఉన్న నాదెండ్ల మనోహర్ రేపటి రోజున జనసేన పుంజుకుంటే ఏమైనా చేస్తారా అన్న డౌట్లు అయితే ఉన్నాయట. పైగా కోస్తా జిల్లాల్లో కాపులకు కమ్మలకు పడదు అని చెబుతారు. మరి కమ్మ కులానికి చెందిన నాదెండ్ల మనోహర్ ను పక్కన పెట్టుకున్న మరో ఫిల్మ్ స్టార్ పవన్ కి గత చేదు అనుభవాలు ఎదురవుతాయా అని కరడుకట్టిన జనసైనికులు బాధ పడితే తప్పు వారిది కాదు. అచ్చంగా పవన్ దే. సినిమాలు చేసుకుంటూ రాజకీయాలను వదిలేయడం ముమ్మాటికీ తప్పే కదా.

# టెక్కలిలో వర్గపోరు

**శ్రీకాకుళం, డిసెంబర్ 31, (ప్రజాపాలన) :** బలవంతుడు అయిన శత్రువు ఉంటే పక్కలో పామును పెట్టుకున్నట్లే అని మహాకవి శ్రీనాధుడు ఏనాడో ఒక పద్యంలో అంటాడు. రాజకీయాల్లో చాలా మందికి రాత్రులు నిద్ర పట్టదు. దానికి కారణం బలమైన ప్రత్యర్ధులు తమ సత్తా చాటుతూ సవాళ్ళ చేయడమే. అయితే కొంతమందికి మాత్రం ఆ బాధ అసలు ఉండదు, ఒక శత్రువు ఉంటే ఇబ్బంది కానీ నలుగురైదురుగు ఉంటే వారిలో వారే కొట్టుకుంటారు. దాంతో హాయిగా కంటినిండా నిద్రపోవచ్చు. మరి నక్కను తొక్కి లక్కుని పట్టేసిన కింజరాపు అచ్చెన్నాయుడుకు ఇపుడు టెక్కలిలో అలాగే ఉందిట పొలిటికల్ సీన్. ఏపీలో కచ్చితంగా గెలిచే సీటు ఏదీ అని టీడీపీ తమ్ముళ్ళను ప్రశ్నిస్తే తడుముకోకుండా ఇపుడు చెప్పే పేరు టెక్కలి అనే. చంద్రబాబు కుప్పం సీటుకైనా డౌట్ ఉందేమో కానీ అచ్చెన్నాయుడుకు మాత్రం ఏ బెదురూ బెంగా అసలు లేవుట. దానికి కారణం టెక్కలి వైసీపీలో వర్గపోరు. అక్కడ మూడు ముక్కలాట యమ రంజుగా సాగుతోంది. టెక్కలి వైసీపీ ఇంచార్జిగా దువ్వాడ శ్రీనుకు బాధ్యతలు అప్పగించారు. అలాగే టెక్కలిలో గత ఎన్నికల్లో పోటీ చేసిన పేడాడ తిలక్ ని కాళింగ కార్పొరేషన్ చైర్మన్ ని చేశారు. ఇక అదే ప్రాంతానికి చెందిన కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణికి కూడా జగన్ గట్టి హామీని ఇచ్చారు. ఇక టెక్కలి వైసీపీలో అంతా సెట్ అయిందని ఎవరైనా భావిస్తే అదే తప్పు. ఈ వర్గ పోరు మరింత రాజుకుంటోంది కానీ ఆగడంలేదు. కాళింగ కార్పోరేషన్ చైర్మన్ గా తిలక్ ప్రమాణం చేశాక ఘన సన్మానం చేద్దామని ఆయన వర్గీయులు తలపోశారు. అయితే దువ్వాడ శ్రీనివాస్ వర్గం మాత్రం మొదట అంగీకరించి తరువాత నో చెప్పింది. దాంతో అది ఆగిపోయింది. ఈ పరిణామాలతో మళ్ళీ తిలక్ శ్రీనివాస్ వర్గాల మధ్య చిచ్చు రాజుకుంది. ఇక కిల్లి కృపారాణి అయితే పూర్తిగా అంటీ ముట్టనట్లుగా ఉంటున్నారు. నిన్నటి వరకూ దువ్వాడ దూకుడుతో అచ్చెన్నాయుడు సీటుకు ఎసరు తప్పదు అని అంతా భావించారు కానీ ఇపుడు చూస్తూంటే మూడు వర్గాల మధ్యన గొడవలతో అచ్చెన్నాయుడుకు పని సులువు చేశారని అంటున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే టెక్కలిలో అచ్చెన్నాయుడు మీద 2014 ఎన్నికల్లో దువ్వాడ శ్రీను వైసీపీ తరఫున టెక్కలి నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019 లో తిలక్ పోటీ చేసి ఓడారు. ఇపుడు 2024లో దువ్వాడ శ్రీనుకు టికెట్ ఖాయమని అంటున్నారు. ఇప్పటి నుంచే వర్గ పోరుతో క్యాడర్ విడిపోయిన పార్టీలో శ్రీను గెలుపునకు ఎంతవరకూ మిగిలిన వర్గాలు పనిచేస్తాయన్నది పెద్ద సందేహమే అని అంటున్నారు. టెక్కలిలో దువ్వాడ అచ్చెన్నాయుడును సవాల్ చేసే స్థాయిలో ఉండాలంటే ముందుగా గ్రూపులన్నీ ఒక్కటి కావాలి. టెక్కలిలో అచ్చెన్న ఈసారి గెలవకూడదు అని జగన్ పై నుంచి ఆదేశాలు జారీ చేస్తూ అందరికీ సర్దిచెబుతున్నా కూడా ఎవరికి వారు కుంపట్లు పెట్టుకుని అచ్చెన్నాయుడుకు జై అంటూంటే ఇక జగన్ మాటకు విలువేముంది అని వైసీపీ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.

# ఆగని ఆలయాల దాడులు

**విజయనగరం, డిసెంబర్ 31, (ప్రజా పాలన) :** విజయనగరం జిల్లా కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరం గా, నెల్లిమర్ల మండలంలో రామ తీర్థంలో గల కోదండరామ ఆలయా నికి 400 సంవత్సరాల చరిత్ర, విశిష్టత ఉన్నాయి. ప్రధాన ఆలయం తో పాటే అదే ఊరిలోని బోడి కొం డపైనా దేవతామూర్తుల తో ఆలయం ఉంది. కొండపైనున్న ఆలయంలో శ్రీరాముడి విగ్రహం తల ఖండనకు గురై, సమీపంలోని తుప్పల్లో పడి ఉండటాన్ని స్థానికులు మంగళవారం గుర్తించారు. గుర్తు తెలియని దుండ గులు ఆలయాన్ని ధ్వంసం చేశారన్న సమాచారంతో రామతీర్థం గ్రామస్తులు వందలాది గా బోడి కొండపైకి వెళ్లారు. జిల్లా ఎస్పీ రాజకుమారి సైతం అక్కడికి చేరుకుని క్లూస్ టీమ్ ను పురమా యించారు. కేసు నమోదు చేసుకుని, దుండగులను కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నామని ఎస్పీ మీడి యాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరో కావాలనే విగ్రహాలను ధ్వంసం చేసినట్లు భావి స్తున్నామని తెలిపారు. ఘటనపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగిస్తామని తెలిపా రు.. గత రెండేళ్లలో రాష్ట్రంలో 20 దేవాలయాలను ధ్వంసం చేసినప్పటి కీ ఇంత వరకూ ఒక్కరిపై కూడా చర్యల్లేవని ఆరోపించారు. రామతీ ర్థం ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షు రాలు రెడ్డి పావని డిమాండ్ చేశారు. ఏపీలోనే కాక, దేశవ్యాప్తంగానూ గుర్తింపు పొందిన ఆలయాల్లో ఒక టైన రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహం ఖండనకు గురైం దన్న వార్త వినగానే అన్ని పార్టీల నేతలు బోడి కొండకు పరుగులు తీశారు. స్థానిక నెల్లిమర్ల వైసీపీ ఎంపీ అప్పలనాయుడు ఘటనా స్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఆలయా లపై దాడులు అలవాటుగా మారిం దని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, రాముడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ముష్కరులను వెంట నే పట్టుకోవాలని డిమాండ్ చేస్తూ విజయనగరం జిల్లా బీజేపీ చీఫ్ పావని ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. టీడీపీ జిల్లా నాయకులు రవిశంకర్ సహా పలువురు నేతలు ఆందోళనలను చేపట్టారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందిస్తూ? రామతీర్థం ఘటన చాలా బాధాకర మని చెప్పారు. ఓ వైపు ఉత్తరప్రదే శ్‌లోని అయోధ్యలో రామమందిరం నిర్మిస్తుంటే మరోవైపు ఏపీలో విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని పవన్ కల్యాణ్ విమర్శించారు. దేవుళ్ల విగ్రహాలు, ఆలయాలపై దాడుల ఘటనలను ఖండిస్తున్నా మని తెలిపారు. ఇటువంటి చర్యలు ఇకనైనా ఆగాలని ఆయన అన్నారు.

# గన్నవరంలో ఆగని గొడవలు



విజయవాడ, డిసెంబర్ 31, (ప్రజాపాలన) : మొన్న కేశర పల్లి? నిన్న గొల్లనపల్లి? నేడు మల్లవల్లి? ఇవన్నీ గన్నవరం నియోజకవర్గంలో ఉన్న ప్రాంతాలు. ఈ ప్రాంతాల్లోనే వరుసగా వైసీపీ వర్గాల మధ్య ఎమ్మెల్యే వంశీ సాక్షిగా గొడవలు జరుగుతున్న ప్రాంతాలు. టీడీపీ రెబెల్ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని నియోజకవర్గంలో ఇళ్ళ పట్టాలు ఇవ్వటానికి వెళ్ళిన మల్లవల్లిలో స్థానిక గ్రామస్తులు అడ్డుకోవంటతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎమ్మెల్యే తమ గ్రామంలోకి రావద్దంటూ గ్రామస్తులు రోడ్లపై బైటాయించి, వాహనాలను రోడ్డుకి అడ్డుగా పెట్టడంతో వంశీ వెనుతిరగక తప్పలేదు. పోలీసులు భారీగా మోహరించిన తర్వాత తిరిగి ఇళ్ళ పట్టాలు ఇవ్వటానికి వంశీ మల్లవల్లి వచ్చారు. గన్నవరంలో ఇళ్ళ పట్టాల పంపిణీ ఒక్కటే కాదు అన్ని విషయాల్లో ప్రతి గ్రామంలో వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. వారం క్రితం అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వంశీ రాకముందే ఆయన వర్గంలోనే ఇద్దరు రోడ్డుపై బాహాబాహీకి దిగి కొట్టుకున్నారు. రెండు రోజుల క్రితం గొల్లనపల్లిలో ఇళ్ళ పట్టాల పంపిణీలో యార్లగడ్డ, వంశీ వర్గాల మధ్య తోపులాట జరిగింది. మరోవైపు ఏఎంసీ ఛైర్మన్ గా ఉన్నప్పటికీ ఎస్టీ మహిళను కాబట్టే తనను ఇళ్ళపట్టాల పంపిణీకి ఎమ్మెల్యే ఉమా దేవి పిలవలేదంటూ దుట్టా వర్గానికి చెందిన భూక్యా ఉ మాదేవి ఆరోపించారు. ఇలా వరుస గొడవలు, వివాదాలతో నిత్యం వార్తల్లో నిలుస్తున్న గన్నవరం నియోజకవర్గం వైసీపీ అధిష్టానానికి తలబొప్పి కట్టిస్తోంది. గన్నవరం వైసీపీని వివాదాలు వదలటంలేదు. ప్రతి రోజూ ఏదో ఒక చోట రెండు వర్గాల గొడవలు జరుగుతూనే ఉన్నాయ్. తాజాగా ఇళ్ళ పట్టాల పంపిణీకి వెళ్తున్న ఎమ్మెల్యే వంశీని అడ్డుకోవడం టెన్షన్ రేకెత్తించింది. పదేపదే హైకమాండ్ కల్పించుకుంటున్నా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో వైసీపీ పెద్దలు తలలు పట్టుకుంటున్నారు.

# లోకేష్ వ్యాఖ్యలు విచారకరం

కడప డిసెంబర్ 31, (ప్రజాపా లన) : టీడీపీ నేత నందం సుబ్బ య్య హత్యకు వైకాపా కు సంబం ధం లేదు. వైసీపీ హత్యా రాజకీ యాలను ప్రోత్సహించదని -జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రాజంపేట మాజీ ఎమ్మెల్యే అకేపాటి అమరనాథ్ రెడ్డి అన్నా రు. హత్యకు గురైన నందం సుబ్బయ్య క్రిమినల్ ట్రాక్ రికార్డ్ ఏంటో తెలియకుండా లోకేష్ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పద మని అన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే కి టీడీపీ నేత హత్య తో సంబంధం అంటగట్టడం దారుణమని వారన్నారు. కేవలం మీడియాలో ఫోకస్ కావడానికే లోకేష్ ప్రయత్నాలు చేస్తున్నాడు. ఎవరు హత్యకు గురైనా వైకాపా నేతల పనే అనడం విచారకరమని వారన్నారు.

# కరోనాతో సహజీవనం తప్పదా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 31, (ప్రజాపాలన) :** కరోనా వైరస్ తగ్గుముఖం పడుతున్న సమయంలో కొత్త కరోనా వైరస్ ఆందోళన కల్గిస్తుంది. యూకేలో ఇది ప్రారంభమయింది. ఇప్పటికే కొన్ని దేశాలు లాక్ డౌన్ దిశగా చర్యలు తీసుకుం టున్నాయి. అగ్రరాజ్యం అమెరికాలో 1.87 కోట్ల మంది కరోనా వైరస్ బారి న పడ్డారు. భారత్ లోనూ ఈ సంఖ్య కోటి లక్షన్నరకు చేరుకుంది. భారత్ లో వ్యాక్సిన్ పంపిణీకి రెడీ అవుతున్నారు. వ్యాక్సిన్ పంపిణీకి ముందే కొత్త రకం వైరస్ వస్తుండటంతో మరోసారి లాక్ డౌన్ తప్పదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే కరోనా తగ్గిందని ప్రజలు కూడా జాగ్రత్తలు పాటిం చకుండా బయటకు వస్తున్నారు. ఇప్పటికే కొత్త కరోనా వైరస్ తో స్పెయిన్ వచ్చే ఏడాది మార్చి వరకు అత్యవసర పరిస్థితిని విధించింది. యునైటెడ్ కింగ్ డమ్ ఒక నెలపాటు లాక్‌డౌన్‌ను విధించింది. ఫ్రాన్స్ రెండు వారాలు, జర్మనీ నాలుగు వారాలు లాక్ డౌన్ ను విధించాయి. ఇప్పటికే బ్రిటన్ నుంచి భారత్‌కు వచ్చిన వారిలో ఐదుగురికి పాజిటివ్ గా తేలడంతో ఆందోళన మొదలయింది. యూకే నుంచి వచ్చే విమానాలను భారత ప్రభుత్వం రద్దు చేసింది. కరోనా వైరస్ కారణంగా ఇప్పటికే లక్షల సంఖ్యలో ఉపాధిని కోల్పోయారు. మూడు నెలల పాటు ఇంటికే పరిమితం కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా వరస పండగలు కూడాఉండటంతో కొత్త కరోనా వైరస్‌పై ప్రభుత్వాల్లోనూ ఆందోళన మొదలయింది.

# ఆలోచింపచేస్తున్న ఉండవల్లి...

**రాజమండ్రి, డిసెంబర్ 31, (ప్రజా పాలన) :** రాజకీయాల్లో విమర్శలు సహజం. అయితే విమర్శలే రాజకీ యంగా వర్తమానంలో పరిస్థితులు తయారయ్యాయి. దీంతో ఏది సరైన విమర్శో ఏది కడుపు మంటతో చేసి నదో కూడా జనాలకు అర్థం కాక అన్నీ ఒకే గాటకు కట్టేస్తున్నారు. అయితే ఇప్పటికీ కొందరు నాయ కుల మాటలను జనం నమ్ముతారు. అలా నమ్మడానికి కారణం వారిని ఉన్న ట్రాక్ రికార్డ్. అలా జనంలో నిజాయతీపరుడిగా, అవినీతి మకిలి లేని నేతగా మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ నిరూపించుకున్నా రు. అందువల్ల ఆయన మాటలకు పదునెక్కువ. జనంలోనూ విలువె క్కువ. ఉండవల్లి అరుణ్ కుమార్ లాంటి వారు చేసే విమర్శలు పదవు ల కోసం కాదు. నా జీవితానికి రెండు సార్లు ఎంపీ కావడమే ఎక్కువ అని ఉండవల్లి చెప్పేసి ఎన్నికల రాజకీయాలకు రిటైర్మెంట్ ఇచ్చేశాక ఆయన్ని ఎవరైనా ఆడిపోసుకుంటే తప్పే అవుతుంది. ఉండవల్లి నిబద్ధత ఏంటో జనాలకు తెలుసు. ఆయన ఏది మాట్లాడినా తర్కం ఉ ంటుందని కూడా జనం భావిస్తారు. అటువంటి ఉండవల్లి జగన్ సర్కార్ మీద పదే పదే చేస్తున్న విమర్శలు మాత్రం కచ్చితంగా ప్రభుత్వాధినే తలు పట్టించుకోవాల్సిందే. ఎందు కంటే ఉండవల్లి అరుణ్ కుమార్ మాజీ ఎంపీ అనో, ఆయనేం చేస్తా డనో ఉదాశీన వైఖరి ఇక్కడ అసలు పనికి రానేరాదు మరి. ఉండవల్లి అరుణ్ కుమార్ జగన్ ప్రభుత్వాన్ని విమర్శించిన తీరుని జనం హర్షిస్తా రు. ఆయన మాటలను కూడా నమ్ముతారు. దీనికి చాలా ఇతర



కారణాలు కూడా ఉన్నాయి. అవేంటి అంటే వైఎస్సార్ కి ఉండ వల్లి అత్యంత సన్నిహితుడు. అలాగే జగన్ మీద కూడా గతంలో ఉ ండవల్లి ప్రశంసలు కురిపించారు. ఆయన అవినీతి కేసుల వల్ల జైలు కు వెళ్ళడు అని ఒక న్యాయవాదిగా తనకున్న అనుభవాన్ని జోడించి మరీ చెప్పారు. ఇలా ఆయన జగన్ విషయంలో మంచిని చెప్పినప్పుడు ఇపుడు చేసే విమర్శలకు కూడా విలువ స్థాయి ఉంటాయి కదా. అం దుకే ఉండవల్లి అరుణ్ కుమార్ మాటలంటే జనం కచ్చితంగా విం టారు అనే చెప్పాలి. ఉండవల్లి అరు ణ్ కుమార్ మిగిలిన వారి మాదిరిగా ఏకపక్షంగా ఒకే పార్టీని పట్టుకుని విశ్లేషణలు అసలు చేయరు. ఆయ న ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడు తారు. దాని వల్ల వచ్చే పరిణామాల ను కూడా ఆయన ధైర్యంగా ఎదుర్కొంటారు. అందుకే ఉండవల్లి విశ్లేషణ చక్కగా ఉంటుంది. ఆయన జగన్ పోలవరం ప్రాజెక్ట్ విషయం లో చేస్తున్న నిర్లక్ష్యాన్ని సభ్య సమా జానికి కళ్ళకు కట్టినట్లుగా చూపిం చారు. కేంద్రాన్ని గట్టిగా నిలదీయక పోవడాన్ని ప్రశ్నించారు. పొరుగున ఉన్న కేసీయార్ తెలంగాణాలో గోదావరి నది మీద వరసపెట్టి కడు తున్న ప్రాజెక్టుల గురించి ప్రస్తావి స్తూ జగన్ ఎందుకు అడగడంలేదని నిలదీశారు. ఇవన్నీ పక్కన పెడితే పోలవరం విషయంలో తేడా వచ్చిం దో జనం మాత్రం వైసీపీని జగన్ ని అసలు క్షమించరంటూ భవిష్య త్తు రాజకీయాన్ని కూడా చదివి వినిపించారు. మరి జగన్ లైట్ గా ఉండవల్లి అరుణ్ కుమార్ కామెం ట్స్ తీసుకోకుండా తగిన కార్యా చరణతో పోలవరం విషయంలో ముందుకు సాగితే మంచిదేమో.

# మహేష్ బాబు సడెన్ డెసిషన్!




తెలుగు సినీ పరిశ్రమలో కరోనా కలకలం సృష్టించడంతో అందరూ అప్రమత్తం అవుతున్నారు. మెగా ఫ్యామిలీని కొవిడ్-19 టచ్ చేయడంతో.. మిగిలిన హీరోలు సెట్ బ్యాక్ అవుతున్నారు. తాజాగా ప్రిన్స్ మహేష్ బాబు సడెన్ డెసిషన్ తీసుకున్నారు. ఈ పరిస్థితుల్లో షూటింగ్ కొనసాగించడం సేఫ్ కాదని భావించిన మహేష్.. 'సర్కారు వారి పాట' షూట్ ను పోస్ట్ పోన్ చేసినట్టు సమాచారం. కొవిడ్-19 తీవ్రత కొనసాగుతుండ గానే.. కొత్తగా కరోనా స్ట్రెయిన్ దూసుకొచ్చింది. తీవ్రంగా ప్రభావం చూపుతున్న ఈ సెకండ్ కరోనాతో ప్రపంచ దేశాలు అతలాకుతల అవుతున్నాయి. దీంతో ఫారెన్ కంట్రీస్ లో షూటింగ్ వాయిదా వేసుకుంటున్నారు టాలీవుడ్ మేకర్స్ అండ్ యాక్టర్స్. వాస్తవానికి.. 'సర్కారు వారి పాట' షెడ్యూల్ అమెరికాలో నవంబర్లోనే ప్రారంభం కావాల్సి ఉంది.

కానీ.. వీసా ప్రాబ్లం క్లియర్ కాకపోవడంతో వాయిదావేసుకున్నారు. హైదరాబాద్ లోనే షూటింగ్ కంటిన్యూ చేశారు. ఇప్పుడు కరోనా నేపథ్యంలో హైదరాబాద్లో కొనసాగుతున్న షూట్ కూడా ఆలస్యం అవుతోంది. ఈ చిత్రం తదుపరి షెడ్యూల్ ను జనవరి మొదటి వారంలో ప్రారంభించడానికి దర్శకనిర్మాతలు ఏర్పాట్లు చేశారు. కరోనా తీవ్రత పెరుగుతుండడంతో వాయిదా వేయాలని మహేష్ కోరారట. కొత్త షెడ్యూల్ సంక్రాంతి పండుగ తర్వాత ప్లాన్ చేయాలని మేకర్స్ ను కోరినట్లు సమాచారం. దీంతో మూవీ రిలీజ్ మరింత ఆలస్యం కానుంది. ఈ చిత్రానికి పరశురామ్ పెట్ల దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రి మూవీ నిర్మిస్తున్న ఈ మూవీలో కీర్తి శెట్టి కథానాయికగా నటిస్తోంది.

# నెవ్వర్ బిఫోర్.. భీమ్ టీజర్ ఆల్ టైం రికార్డ్




యంగ్ టైగర్ ఎన్టీఆర్ - మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ లతో దర్శక ధీరుడు రాజమౌళి రూపొందిస్తున్న భారీ బడ్జెట్ పీరియాడిక్ చిత్రం "రౌద్రం రణం రుధిరం". పేరుతో ఫేమస్ అయిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్లలో తారక్ - చరణ్ పెర్ఫార్మెన్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అయితే.. ఇందులో భీమ్ టీజర్ యూట్యూబ్ లో సరికొత్త రికార్డులు నమోదు చేస్తోంది. రామ రాజు ఫర్ భీమ్ అంటూ వచ్చిన ఈ టీజర్ ఇప్పటికే 1 మిలియన్ లైక్స్ క్రాస్ చేసింది. ఇక త్వరలో 1 మిలియన్ కామెంట్స్ ను కూడా రీచ్ కాబోతోంది. ప్రస్తుతం 9 లక్షల కామెంట్స్ తో దూసుకుపోతున్న ఈ టీజర్.. ఇప్పటి వరకూ ఏ తెలుగు టీజర్ కూడా అందుకోలేని రేంజ్ లో ఉంది. అతి త్వరలోనే 1 మిలియన్ లైక్స్ 1 మిలియన్ కామెంట్స్ క్రాస్ చేసిన మొట్టమొదటి టాలీవుడ్ అండ్ ఇండియన్ టీజర్ గా రికార్డు క్రియేట్ చేయబోతోంది భీమ్ టీజర్. కాగా.. తమిళ్‌లో విజయ్ నటించిన "మాస్టర్" టీజర్ కు కూడా ఇదే స్థాయిలో దూసుకుపోతోంది. మరి వీటిలో ఏది ఈ ఫస్ట్ ఎవర్ రికార్డ్ అందుకుంటుందో చూడాలి. కాగా.. ఆర్ఆర్ఆర్ చిత్రీకరణ చివరిదశకు వచ్చిందని సమాచారం.

అయితే.. ఈ మూవీని ఎప్పుడు విడుదల చేయనున్నారనే విషయం ఆసక్తిగా మారింది. మొదట్లో కొన్ని డేట్స్ అనుకున్నప్పటికీ కుదరలేదు. దీంతో.. ఈ సినిమాను దసరాకు రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడట జక్కన్న. థియేటర్లు ఇప్పుడిప్పుడే తెరుచుకుంటుండడం.. కొత్త కరోనా భయం మొదలవడం వంటి కారణాలు ఎలాగో ఉన్నాయి. ఇంకా.. షూటింగ్ పూర్తయిన తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తవ్వాలి. ఇవన్నీ పూర్తయ్యే సరికి సమ్మర్ వచ్చేస్తుంది. ఆ లోగా అన్నిపనులూ అయినప్పటికీ.. సినిమాను మాత్రం దసరా సీజన్ కే బరిలో నిలపాలని యోచిస్తున్నాడట దర్శక ధీరుడు. అప్పటికి పరిస్థితులన్నీ చక్కబడడంతో పాటు పండగ సీజన్ కావడంతో మంచి వసూళ్లు వస్తాయని భావిస్తున్నాడట.

# ప్రభాస్ 'రాధేశ్యామ్'పై క్రేజీ న్యూస్.. ప్రకటించిన డైరెక్టర్




ప్రస్తుతం యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ మామూలుగా లేదు. బాహుబలి తర్వాత పాన్ ఇండియా స్టార్‌గా మారాడు ప్రభాస్. ఇప్పుడు లేటెస్ట్‌గా ఆయన చేస్తున్న మూవీ 'రాధే శ్యామ్'. ఈ చిత్రం కోసం ప్రభాస్ ఫ్యాన్స్ తోపాటు ప్రేక్షకులు వెయిట్ వేస్తున్నారు. ప్రభాస్ సరసన పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుండగా.. దర్శకుడు రాధా కృష్ణ ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. స్వచ్ఛమైన ప్రేమ కావ్యంగా.. వింటేజ్ వండర్‌గా ప్లాన్ చేస్తున్న ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీని కూడా పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేయబోతున్నారు. ఆ మధ్య వచ్చిన మోషన్ పోస్టర్ టీజర్ అయితే మెస్మరైజింగ్‌గా అనిపించింది. దీంతోఈ మూవీపై మంచి అంచనాలే నెలకొన్నాయి. ఇక టీజర్ ఎప్పుడు విడుదలవుతుందా? అని ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఈ సమయంలో దర్శకుడు రాధాకృష్ణ ఓ లేటెస్ట్ న్యూస్ రివీల్ చేశాడు డైరెక్టర్. ఈ వచ్చే కొత్త సంవత్సరంలో 'లవ్ అండ్ రొమాన్స్‌కు వెల్కమ్ చెప్పండి' అంటూ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. ఈ మేరకు తన ఇన్స్టాగ్రామ్ అకౌంట్ లో పోస్ట్ చేశారు. దీంతో.. రాధేశ్యామ్ రిలీజ్ వచ్చే ఏడాదిలోనే అని ఇన్ డైరెక్టర్ గా కన్ఫర్మ్ చేశారు డైరెక్టర్. ఈ చిత్రం కేవలం లవ్ స్టోరీ గానే కాకుండా మంచి రొమాన్స్.. మంచి ఎమోషన్ మూవీగా కూడా ప్రేక్షకులను అలరిస్తుందని యూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు దర్శకుడు పరోక్షంగా నెక్స్ట్ రాబోతోందని ప్రకటించడంతో అభిమానులు ఇంకా ఎగ్జైట్ అవుతున్నారు. అయితే.. కొత్త ఏడాదిలో ఈ చిత్రం ఎప్పుడు విడుదల అవుతుంది? ఆ డేట్ ఎప్పుడో ప్రకటిస్తారోనని ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రానికి జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తుండగా.. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. కాగా.. ప్రస్తుతానికైతే ఈ సినిమా పేరు ప్రభాస్ పేరు నేషనల్ లెవల్లో ట్రెండ్ అవుతున్నాయి.

# మోనాల్ ఐటమ్ సాంగ్ రేటెంతో తెలుసా?



బిగ్ బాస్ గత మూడు సీజన్లలో చాలా మంది సినిమా స్టార్లు పాల్గొన్నారు. వారిలో పలువురు తెలుగు ఆడియన్స్ కు పరిచయం ఉన్నవారే. కానీ.. బయటకు వచ్చిన తర్వాత బిగ్ బాస్ క్రేజ్ వారికేమాత్రం ఉపయోగపడలేదు. కానీ.. ఈ నాలుగో సీజన్లో అందరూ నామమాత్రంగా తెలిసినవాళ్లే పాల్గొన్నారు. అయినప్పటికీ.. ఈ సీజన్ కు వచ్చిన హైప్ అంతా ఇంతా కాదు. అందులో పాల్గొన్న వారికి కూడా మాంచి క్రేజ్ ఏర్పడడమే కాకుండా.. అవకాశాలు కూడా వచ్చిపడుతున్నాయి. ఇలాంటి వారిలో ఒకరు గుజరాత్ బ్యూటీ మోనాల్ గజ్జర్. బిగ్ బాస్ ఎలిమినేషన్ తర్వాత అవకాశాల మీద అవకాశాలు దక్కించుకుంటోంది ఈ బ్యూటీ. ఇటీవలే ఓ సినిమా ఐటమ్ సాంగ్కు ఓకే చెప్పిన మోనాల్ గజ్జర్.. దాని కోసం భారీ రేట్ ఫిక్స్ చేసినట్టు టాక్. తెలుగులో హీరోయిన్ గా చేసినప్పటికీ ఈ అమ్మడికి పెద్దగా గుర్తింపు రాలేదు. అల్లరి నరేష్ నటించిన 'సుడిగాడు' 'బ్రదర్ ఆఫ్ బొమ్మాలి' చిత్రాల్లో హీరోయిన్గా చేసింది మోనాల్ గజ్జర్. దాని తర్వాత మరో చిత్రంలోనూ కనిపించింది. అయినప్పటికీ ఆమెకు అంతగా గుర్తింపు రాలేదు. దీంతో టాలీవుడ్కు దూరమై.. ఇతర భాషల సినిమాల్లో హీరోయిన్గా నటించింది. ఇలాంటి పరిస్థితుల్లో బిగ్ బాస్ నాలుగో సీజన్లో ఛాన్స్ కొట్టేసింది. బిగ్ బాస్ నాలుగో సీజన్లో మొదటి కంటెస్టెంట్గా హౌస్లోకి అడుగు పెట్టింది మోనాల్ గజ్జర్. అప్పటి నుంచే అందరితో మంచిగా మెలుగుతూ వచ్చింది. ఆ క్రమంలోనే అభిజీత్కు బాగా దగ్గరైంది. కొన్నాళ్ల పాటు అతడితో ట్రావెల్ చేసిన తర్వాత.. మరో కంటెస్టెంట్ అఖిల్ సార్థక్తో క్లోజ్ అయింది. ఒకేసారి ఇద్దరితో ట్రాక్స్ నడుపుతున్నట్లు చూపించడంతో ట్రైయాంగిల్ లవ్గా ఇది కనిపించింది. అతడికి హగ్గులు ముద్దులతో రచ్చ రచ్చ రోజులు గడిచిన కొద్దీ మోనాల్ గజ్జర్ బిగ్ బాస్ హౌస్లో అఖిల్ సార్థక్తో ప్రేమలో పడిపోయింది. నాగార్జున ముందే తన మనసులో ఆ ఉన్నాడని చెప్పి షాకిచ్చింది. అప్పటి నుంచి అతడితోనే ఉంటూ అతడి కోసమే ఆడుతూ హైలైట్ అయింది. అలాగే నామినేషన్స్ నుంచీ కాపాడుతూ వచ్చింది. అదే సమయంలో హగ్గులు ముద్దులతో రెచ్చిపోయింది. దీంతో ఆమె బాగా పాపులర్ అయిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఫినాలేకు ఒక వారం ముందు ఆమె ఎలిమినేట్ అయింది. బిగ్ బాస్ వల్ల వచ్చిన క్రేజ్తో మోనాల్ గజ్జర్ స్టార్ మా ఛానెల్లో ప్రసారం అవుతోన్న 'డ్యాన్సం' అనే షోకు జడ్జా ఎంపికైంది. ఓంకార్ హోస్టింగ్ చేస్తున్న ఈ షో ఇప్పటికే ప్రారంభం అయింది. దీని తర్వాత ఆమె.. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా సంతోష్ శ్రీనివాస్ తెరకెక్కిస్తోన్న 'అల్లుడు అదుర్స్'లో ఐటమ్ సాంగ్ చేస్తోంది. ఈ విషయాన్ని ఇటీవలే వెల్లడించింది. కాగా.. మోనాల్ గజ్జర్ స్పెషల్ సాంగ్ చేస్తుండడంతో అందరి దృష్టంతా 'అల్లుడు అదుర్స్' మీదే పడింది. సంక్రాంతికి రాబోతున్న ఈ సినిమా కోసం చాలా మంది బిగ్ బాస్ ఫ్యాన్స్ వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ సాంగ్ కోసం ఆమె తీసుకున్న రెమ్యూనరేషన్ లీకైంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. మూడు నిమిషాల ఈ పాట కోసం బిగ్ బాస్ బ్యూటీ మోనాల్ గజ్జర్ ఏకంగా రూ. 15 లక్షలు తీసుకుందట. ఇంత మొత్తం చెల్లించేందుకు మేకర్స్ సిద్ధమయ్యారంటే.. అమ్మడి క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు.

# నీ వెనక దాక్కున్న చెలికాడు ఎవరో తెలుసులే!



ఆలియా భట్ ఇన్ స్టాగ్రామ్ వెతికితే అక్కడ కొన్ని ఫోటోలు ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం రాజస్థాన్ జైపూర్ పరిసరాల్లో రణతంబోర్ ప్రాంతంలో 2021 NYE ఫ్యామిలీ వెకేషన్ లో ఉంది ఆలియా. అక్కడి నుంచి కొన్ని ఫోటోల్ని షేర్ చేయగా వాటిలో ఆలియా కనిపిస్తున్న ఫోటోలు ఎక్స్ క్లూజివ్ అనే చెప్పాలి. ఆ స్మైల్... అద్భుతమైన బ్యాక్డ్రాప్.. ఆ దుస్తుల డిజైన్.. ఇలా ప్రతిదీ ప్రత్యేకమే. తనతో పాటే ప్రియుడు రణబీర్ కపూర్ ..తన కుటుంబం ఉంది. ప్రియుడు రణబీర్ కపూర్ అతని కుటుంబ సభ్యులతో కలిసి రణతంబోర్ (రాజస్థాన్) లో విహారయాత్రలో ఉన్న అలియా భట్ బుధవారం రాత్రి తన ఇన్స్టాగ్రామ్ ప్రొఫైల్ లో షేర్ చేసిన ఫోటోలు వైరల్ గా మారాయి. ఆలియా భట్ ఎరుపు రంగు దుస్తులు ప్రత్యేకంగా ఉన్నాయి.. ఆ ఓవర్ కోట్ కాంబినేషన్ టోపీని ధరించి శీతాకాలాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్న ఆలియా లుక్ ఎంతో ప్రత్యేకంగా ఉంది. ఆ చిత్రంలో అలియా వెనుక కూర్చున్న వ్యక్తి (ఇంటర్నెట్ రణబీర్ కపూర్ అని భావిస్తుంది) ఎవరో చెప్పాలా? ఆమె పక్కన ఆర్కే.. అయినా మీరు రణబీర్ ను ఎందుకు కట్ చేశారు? అంటూ అభిమానులు ఆ పోస్ట్ పై వ్యాఖ్యలు జోడించారు. ఆలియా పోస్ట్ పై మరో వ్యాఖ్య ఇలా ఉంది. నేను రణబీర్ను చూడగలను అన్నాడు. దానికి ఆలియా కౌంటర్ క్యాప్షన్ ఆకర్షించింది. అది ఎందుకు? మన ముందు ఏమైనా ఉంటే ... చీర్స్. అంటూ చెక్ పెట్టే ప్రయత్నమే చేసింది. అలియా భట్ కుటుంబం రణబీర్ కపూర్ కుటుంబం ఈ వారం ప్రారంభంలో జైపూర్ వెళ్లారు. వారితో పాటు దీపికా పదుకొనే- రణవీర్ సింగ్ కూడా రణతంబోర్లో విహారయాత్రలో ఉన్నారు. కరణ్ జోహార్ పీరియడ్ డ్రామా తఖ్త్. సంజయ్ లీలా భన్సాలీ గంగూబాయి కతియావాడి చిత్రీకరణల్లో జాయినవుతూనే.. రాజమౌళి ఆర్.ఆర్.ఆర్ ని ఆలియా పూర్తి చేస్తోంది. బ్రహ్మాస్త్ర రిలీజ్ కావాల్సి ఉండగా.. రణబీర్ కపూర్ శంషేర తో బిజీ.



# ఈ సాగర కన్య ఇంకా ఎల్లోరా శిల్పమే..!!

సినీ ఇండస్ట్రీలో హీరోయిన్ల వయసు పైబడుతున్నా కొద్దీ తమ అందాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తుంటారు. కానీ కొందరు మాత్రం చక్కని వ్యాయామ నిబంధనలతో వాళ్ళ అందం శరీరాకృతిని ఎప్పటిలాగే మెయింటైన్ చేస్తారు. వారిని చూస్తే ఈ కాలం హీరోయిన్స్ కూడా అలా ఉండలేరేమో అనిపిస్తుంది. ప్రస్తుతం తన బ్యూటిఫుల్ ఫిజిక్ తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది బాలీవుడ్ హీరోయిన్ శిల్పాశెట్టి. ఈ నాలుగు పదుల వయసులోనూ కుర్రాకారును తన గ్లామర్ లుక్స్ తో ఫిజిక్ తో మాయ చేస్తోంది అంటే అర్థం చేసుకోవచ్చు. ఫామ్ లో ఉన్నప్పుడు ఆరాధ్య దేవతగా ఆమెను భావించిన ఫ్యాన్స్.. ఇప్పటికి అదే అభిమానం చూపుతున్నారు అంటే శిల్పాశెట్టి ఎంతటి అందగత్తెనో తెలుస్తుంది. అమ్మడు బాలీవుడ్ మాత్రమే కాకుండా తెలుగులో కూడా మెరిసింది. సాహసవీరుడు సాగరకన్య వీడెవడండి బాబు ఆజాద్ లాంటి హిట్ సినిమాలలో నటించి మళ్లీ తెలుగులో కనిపించలేదు. ఇక పెళ్ళికి ముందే సినిమాలు చేయడం ఆపేసి పలు టీవీ ప్రోగ్రాంలలో జడ్జిగా వ్యవహారించింది శిల్పా. ఇక హీరోయిన్ గా ఉన్నప్పుడు ఎలాంటి ఫిజిక్ ఉందో.. ఇప్పటికి అదే ఫిజిక్ మెయింటైన్ చేస్తూ యంగ్ హీరోయిన్లకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ భామకి సోషల్ మీడియాలో కోటిన్నరకి పైగా ఫాలోయింగ్ ఉంది. తాజాగా శిల్పాశెట్టి కొత్త ఫోటోస్ పోస్ట్ చేసింది. ఆ ఫోటోలలో ఈ భామ సొగసు చూసి ఫిదా అయిపోతున్నారు చూపరులు. బ్లాక్ కలర్ మోడరన్ డ్రెస్ లో శిల్పా పెట్టిన పోజు అచ్చం ఎల్లోరా శిల్పాన్ని తలపిస్తుందంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. చూడటానికి స్టిల్ హీరోయిన్ లా అనిపిస్తుంది కానీ ఇద్దరు పిల్లల తల్లి అంటే నమ్మేలా ఉందా ఈ శిల్పా సుందరి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com